# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 6, జనవరి 2025 | 16 పేజీలు


## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం



ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

16లో..



2లో..

# సమ్మెలో హమాలీలు


పెంచిన కూలీ రేట్ల అమలుకు డిమాండ్

నిలిచిన బియ్యం సరఫరా

నాలుగవ రోజుకు చేరిన సమ్మె

ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద దీక్షలు

**ప్రభాతవార్త, కరీంనగర్ :** సమస్యలు పరిష్కరించాలని, అధికారులు ఇచ్చిన హామీ అమలు చేయాలని, ప్రభుత్వం పెంచిన కూలీ రేట్లు అమలు చేయకపోవడం అన్యాయం అంటూ హమాలీలు సమ్మె బాట పట్టారు. నాలుగు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఎంఎల్ ఎస్ పాయింట్ల వద్ద హమాలీలు నిరసన దీక్షలు చేస్తున్నారు. ఎగుమతి దిగుమతి చార్జీలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సి ఉంటుంది. పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని హమాలీలు అంటున్నారు. 2024 అక్టోబర్ లో కార్మిక సంఘాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు కూలి రేట్ల విషయమై చర్చించారు.కుదిరిన ఒప్పందం ప్రకారం కూలి రేట్ల పెంపు అమలు చేయకపోవడం అన్యాయం అంటూ నిరసన దీక్షలు చేస్తున్నారు. గతంలో బస్తాకు గోదాముల వద్ద లోడ్ చేయడంతో పాటు రేషన్ దుకాణాల వద్ద దిగుమతి చేసేందుకు 26 రూపాయలు చెల్లించేవారు. చర్చల ఫలితంగా 29 రూపాయలకు పెంచుతూ నిర్ణయించారు.



## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

భారీ ఎత్తున రక్తదానం చేసిన యువకులు

జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

జనజీవనుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

7లో..



## రామగుండం కమిషనరేట్‌ను రోడ్డు ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలి

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కమిషనరేట్‌లో 5కె రన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. రోడ్డు ప్రమాదరహితంగా రామగుండం కమిషనరేట్‌ను తీర్చిదిద్దాలని, ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో ఆదివారం 5కె రన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి, అనంతరం శాంతి కపోతాలను ఎగురవేశారు.

16లో..

# ఛత్తీస్‌గఢ్‌లో.. భారీ ఎన్‌కౌంటర్



2లో..

## నలుగురు మావోయిస్టులు మృతి

జమ్మికుంట/హుజూరాబాద్ : ఛత్తీస్‌గఢ్ దక్షిణ అబూజ్ మాఢ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఇద్దరు మహిళలతో సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ, నారాయణపూర్, బస్తర్, కొండగావ్ జిల్లాలకు చెందిన ఆర్జీ, ఎస్టీఎఫ్ బృందాలు ఈ ఎన్కౌంటర్లో పాల్గొన్నాయి. ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఏకే 47, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ తో పాటు ఆటోమేటిక్ మారణాయుధాలు లభ్యమయ్యాయి.

# సమ్మెలో హమాలీలు

మొదటి పేజి తరువాయి..

నిర్ణయించిన ప్రకారం జనవరి 2024 నుండి పెంచిన కూలీ రేట్ల ను అమలు చేస్తామని నేటికీ అమలు చేయకపోవడంతో సమ్మె బాట పట్టారు. గోదాముల వద్ద హమాలీ లేకపోతే ఎగుమతులు దిగుమతులు ఇబ్బందిగా మారుతుంది. బియ్యం సరఫరా నిలిచిపోతుంది. ప్రస్తుతము విద్యాసంస్థలకు, రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా నిలిచింది. ఈనెల 2 నుండి సమ్మె ప్రారంభించడంతో నాలుగు రోజులుగా ఎగుమతులు దిగుమతులు నిలిచిపోయాయి. గోదాముల వద్దకు వచ్చిన లారీలు అక్కడే ఉండిపోతున్నాయి. మండల లెవెల్ స్టాక్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మెతో బియ్యం సరఫరా నిలిచిపోవడంతో అధికారులు సంప్రదింపులు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సమ్మెను విరమింప చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. హమాలీలు పెంచిన కూలీ రేట్లకు సంబంధించి వెంటనే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారు చేస్తున్న సమ్మెకు వివిధ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. దీక్షా శిబిరాల్లో నాయకులు కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నారు. ప్రతినెల మొదటి వారంలో విద్యాసంస్థలకు, రేషన్ దుకాణాలకు, అంగన్వాడి కేంద్రాలకు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం సరఫరా చేస్తారు. సమ్మెతో బియ్యం సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు ఎదురుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నిర్ణయించిన సమయంలోపు బియ్యం సరఫరా చేయకపోతే విద్యార్థులకు ఆహారం అందించటం కష్టమవుతుంది. ఒక్కొక్క మండల లెవెల్ స్టాక్ పాయింట్ల వద్ద 50 నుండి 60 వరకు హమాలీలు పనిచేస్తుంటారు. ఒక్కొక్క మండల లెవెల్ స్టాక్ పాయింట్ల నుండి ఏడు నుంచి పదివేల క్వింటాళ్ల బియ్యం ప్రతినెల ఎగుమతి దిగుమతి జరుగుతుంది. వందల సంఖ్యలో హమాలీలు పనిచేస్తుంటారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచిన కూలీ రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని హమాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని కూలీరేట్లతో నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెంచిన కూలీరేట్లకు సంబంధించి జీవోను సైతం విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కనపరుస్తుందన్నారు. తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని వారు అంటున్నారు. ఎగుమతి దిగుమతి కూలి బస్తాకు 26 రూపాయల నుంచి 29 రూపాయలు ఇవ్వాలని మహిళా స్వీపర్ల వేతనం కొత్తదర ప్రకారం అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వాలని బోనస్ కొత్తదర ప్రకారం7,500 రూపాయలు ఇవ్వాలని యూనిఫాం కుట్టుకూలీ కొత్తదర ప్రకారం 1600 రూపాయలు ఇవ్వాలని దసరా మిఠాయి కొత్తదర ప్రకారం 900 రూపాయలు ఇవ్వాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు రవాణా సంస్థ తరహాలో వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కూలి రేట్ల పెంపుకు సంబంధించి కుదిరిన ఒప్పందం ప్రకారం రేట్ల అమలుకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం అంటున్నారు. ప్రభుత్వము స్పందించాలని నిలిచిపోయిన బియ్యం సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణం బాలానగర్ కు చెందిన సయ్యద్ యాకూబ్ బి తన భర్త హైదర్ పై పెట్టిన కేసు లో తనకు సహాయం చేస్తానని, వారి మధ్య ఉన్న సమస్యను పరిష్కరిస్తానని నమ్మబలికి, మంగళపల్లి గ్రామం కోనరావుపేట మండలానికి చెందిన మాజీ సర్పంచ్ అయిన ఉప్పుల శ్రీనివాస్ తన దగ్గర ఉన్న ఎఫ్ఐఆర్ కాగితాలు తీసుకుని తనతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నాడని పేర్కొన్నారు. పోలీసులకు, కోర్టుకు డబ్బులు ఇవ్వాలని ఆమెను బెదిరించి ఆమె దగ్గర 30 వేల రూపాయలు తీసుకున్నాడని తెలిపింది. తన భర్తతో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తరచూ తనను లైంగిక వేధించాడని, అంతేకాకుండా తన లైంగిక వాంఛ తీర్చాలని తనను వేధించడం చేశాడని ఆరోపించారు. యాకుబ్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆదివారం ఉప్పుల శ్రీనివాస్ ను రిమాండ్ కి తరలించడం జరిగిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు.

## బెల్ట్ షాప్ తొలగించండి

భీంపల్లి వాసుల డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న బెల్ట్ షాపును తొలగించాలని భూపతి ప్రవీణ్ అధికారులను కోరారు. ఈ దుకాణం గ్రామస్తులకు, ముఖ్యంగా మహిళలకు అసౌకర్యాన్ని కలిగిస్తోందని, ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటలకు వరకు మందు బాబులతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. పాఠశాల, దేవాలయాలకు వెళ్లేవారిపై కూడా ప్రభావం చూపుతోందని, పాఠశాలలు, దేవాలయాల దగ్గర బెల్టుషాపులను నిర్వహించకూడదని, నిబంధనలు ఉన్నప్పటికి, స్థానిక అధికారులు, రాజకీయ నాయకుల మద్దతుతో దుకాణం నడుస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు బెల్ట్ షాప్ పైన చర్య తీసుకొని హనుమాన్ దేవాలయం ప్రాంతం లో ఉన్న బెల్ట్ షాప్ ని తొలగించవల్సిందిగా అధికారులని భీంపల్లి గ్రామ ఆడపడుచుల పక్షాన, ప్రజానీకం పక్షాన ప్రవీణ్ కోరారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి కై దేవాదాయ శాఖ కమిషనర్ తో చర్చించిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ ఐఏఎస్ స్వామి దర్శనమునకు వేములవాడ వచ్చిన సందర్భంగా కమిషనర్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి రాజన్న ఆలయ అభివృద్ధి గురించి, ఇటీవల వీటీడీఏ సమావేశంలోని పలు అంశాలపై చర్చించారు. రాబోవు మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీరి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, కూరగాయల శ్రీనివాస్ లు ఉన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గ, గ్రామాల అధ్యక్షుల ఎన్నిక

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం సూచన మేరకు బోయినిపల్లి మండల కేంద్రంలో నూతన మండల కార్యవర్గ ఎన్నికలో భాగంగా మండల అధ్యక్షులు పెంచాల మహేష్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శిగా దూస రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఏనుగుల ప్రశాంత్, నల్ల అనిల్, ప్రధాన అధికార ప్రతినిధి కార్యదర్శి రెడ్డివేని రాజు, కార్యదర్శి సావన పెల్లి మహేందర్, కోశాధికారి ముద్దం వెంకటేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుర్రం జగన్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగాపూర్ రెండవి అనిల్, తడగొండ అడవెల్లి భూమేష్, వెంకట్రావుపల్లి కొండ దినేష్ గౌడ్, గుండన్నపల్లి రాధా అంజయ్య, మరలపేట కాసవేణి అంజయ్య, విలాసాగర్ కాసారపు కనకయ్య, రామన్నపేట కొత్తకొండ మహేష్, బూరుగుపల్లి గడ్డం శ్రీనివాస్, బోయినిపల్లి ఈర్ల రాజు లు ఎన్నుకోగా వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. బీసీ లోని అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేక బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి అరుణ్ తేజ చారి, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, కార్యదర్శిలు ఎడ్ల నరేందర్, సిలువేని మల్లేశం, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబు ఎలేందర్ తదితర బిసినాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

వీణవంక, ప్రభాత వార్త:

ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చని వీణవంక ఎస్ఐ తిరుపతి అన్నారు. ఆదివారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా చల్లూరు గ్రామంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతుందని, వేగాన్ని తగ్గించి సురక్షితమైన ప్రయాణం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనం నడిపేటప్పుడు వాహనదారుని నమ్ముకొని ఉన్న కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి కై దేవాదాయ శాఖ కమిషనర్ తో చర్చించిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ ఐఏఎస్ స్వామి దర్శనమునకు వేములవాడ వచ్చిన సందర్భంగా కమిషనర్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి రాజన్న ఆలయ అభివృద్ధి గురించి, ఇటీవల వీటీడీఏ సమావేశంలోని పలు అంశాలపై చర్చించారు. రాబోవు మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీరి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, కూరగాయల శ్రీనివాస్ లు ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజి తరువాయి..

కాగా ఈ ఎదురు కాల్పులలో దంతెవాడ డీఆర్జీ హెడ్ కానిస్టేబుల్ సన్ను కరం మృతి చెందాడు. మృతి చెందిన మావోయిస్టుల వివరాలను సేకరించే పనిలో పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారు. భద్రత బలగాలు ఇంకా అడవులను శోధిస్తున్నాయి.

## ఆహ్వానిత వాలీబాల్ టోర్నమెంట్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో జనవరి 12వ తేదిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం, సంక్రాంతి సెలవులను యువకులు సద్వినియోగం చేసుకోవడానికి జనవరి 12, 13 తేదీలలో రెండు రోజులు యువకులకు ఉమ్మడి జిల్లా స్థాయిలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంగ స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ స్వామి యాదవ్ మాట్లాడుతూ.... యువకులు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నతంగా ఎదిగి గ్రామానికి తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉంటుందని, యువకులు పెడదారి పట్టకుండా వ్యసనాలకు లోను కాకుండా ఆదర్శంగా నిలవాలని, టోర్నమెంట్ ప్రథమ స్థాన విజేత జట్టుకు రూ. 15000, రెండో స్థానం పొందిన జట్టుకు రూ. 10000, మూడో స్థానం పొందిన జట్టుకు రూ. 6000, 4వ స్థానం పొందిన జట్టుకు రూ. 4000 ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరుగుతుందని, కాబట్టి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడా జట్ల వారు టోర్నమెంట్ నిర్వహణ బాధ్యులు సంగ స్వామి యాదవ్ 9133653345, శ్రీనివాస్ 90106104435, ప్రశాంత్ 7989086749 లను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండా గోవిందం రెడ్డి, బూర సదానందం, విక్కుర్తి లక్ష్మీనారాయణ, వనపర్తి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి కిరణ్, స్తంభంపల్లి తిరుపతి, చందనం శ్రీనివాస్, సంతోష్, జగన్, మహేందర్, వాలీబాల్ క్రీడాకారులు వెల్ల ప్రకాష్, పొన్నాల శ్రీనివాస్, రేగుల రాజు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ని ఆదివారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్ కుటుంబం సమేతంగా దర్శించుకున్నారు. కమిషనర్ దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడె మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేసిన పిదప ఈఓ కె. వినోద్ రెడ్డి కమిషనర్ దంపతులకు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈఓ జి. శ్రావణ్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేందర్, శ్రీకాంత చారి, సింహాచారి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

### శ్రీ మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయంలో శ్రీ మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం హవనము కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కళ్యాణ మంటప నిర్మాణానికి శంకుస్థాపన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థల దాతలైన దామెర వంశీయులు దామెర రాము, దామెర హరికృష్ణ, దామెర అనురాగ్, మంటప నిర్మాణ దాత ఎస్వీఆర్ విద్యాసంస్థల అధినేత గౌరిశెట్టి జగన్ లను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, టిఆర్ఎస్ నాయకులు గందే శ్రీనివాస్, గాయత్రి బ్రహ్మణ సభ్యులు సురేష్ శర్మ, శ్రీధరాచార్యులు, విశ్వనాథశర్మ, రాకేష్ శర్మ, రాజేశ్ శర్మ, అర్చకులు రాజీవీరు, రాజేందర్, ఆలయాల కమిటి సభ్యులు కోటేశ్వర రావు, యతిపతి అరుణ్, కూమర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం...

వీణవంక, ప్రభాత వార్త:

ఎస్సారెస్పీ కాకతీయ పరిధిలో ఉన్నటువంటి హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతుల కు సాగునీరందిస్తామని, దానికి సంబంధించి ఎస్కేప్ గేట్ క్రింద కల్వల ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరందంచి రైతులకు బాసటగా నిలుస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం మొలంగూరు క్రాస్ వద్ద ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కెనాల్ లో గల ఎస్కేప్ గేట్ ను రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీణవంక మండలంలోని మల్లన్నపల్లి, బ్రాహ్మణ పల్లి, వీణవంక, రెడ్డి పల్లి, రామకృష్ణ పూర్, పోతిరెడ్డిపల్లి, జమ్మికుంట మండలములోని గోవిందాపూర్, విలాసాగర్ రైతులకు సాగు నీరందిస్తామని ఆధైర్యపడవద్దని తెలిపారు.

# రామగిరి ఖిల్లాను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**రామగిరి ప్రభాతవార్త:**



రాముడు నడిచిన నేలగా పేరుగాంచిన రామగిరి కిల్లాను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంథని డివిజన్ పరిధిలోని మండలాల్లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామగిరి ఖిల్లా ను అభివృద్ధి చేయడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మన జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. బేగంపేట, రత్నాపూర్ గ్రామాల నుండి రామగిరి ఖిల్లా కు ఇరువైపులా రోడ్లు అభివృద్ధి చేయడం కొరకు, రామగిరి ఖిల్లా పై మోలిక వసతులు కల్పించడం కొరకు ఈ నిధులను కేటాయించినట్లు తెలిపారు. రామగిరి ఖిల్లా పై ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయని, శ్రీరాముడు నడిచిన నేల గా ప్రసిద్ధి అని ఇలాంటి పుణ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రామగిరి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామని తెలిపారు.

# గుండారం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్ బండ్‌గా మార్చండి

## మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేత

**రామగిరి ప్రభాతవార్త:**

కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ శివారులో గల రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఆదివారం మంత్రి కమాన్ పూర్ వచ్చిన సందర్భంగా సమర్పించారు. ఈ రిజర్వాయర్ నాలుగు మండలాలకు కమాన్ పూర్, రామగిరి, ముత్తారం ,మంథని మండలాలకు సాగునీరు అందించే వర ప్రధానిగా విరజిల్లుతుంది. ఎంతో ప్రాధాన్యత గల గుండారం రిజర్వాయర్ను మినీ ట్యాంక్ బండ్ గా మారిస్తే సింగరేణి ప్రాంతమైన సెంటినరీ కాలనీ, కల్వచర్ల ,గుండారం ,కమాన్ పూర్ ,జూలపల్లి ,పేరాపల్లి ,రొంపికుంట తదితర గ్రామాల ప్రజలకు సేద తీర్చుకునేందుకు బాగుంటుందని గ్రామ ప్రజలు కోరుతున్నారు. దీన్ని మిని ట్యాంక్ బండ్ గా మారిస్తే పర్యాటకులకు సైతం ఆకర్షణగా నిలుస్తుందని అలాగే పక్కన గౌరిగుండం ఉండడంతో ఈ రెండు ప్రాంతాలకు ప్రజలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా సింగరేణి సంస్థ ద్వారా ఈ నిధులు కేటాయించాలని లేక పర్యాటక శాఖ ద్వారా నైనా నిధులు కేటాయించాలని ఆ వినతి పత్రంలో కోరారు. గుండారం గ్రామ మాజి సర్పంచ్ ఆకుల ఓదెలు



తో పాటు తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమోళి,మాజీ సర్పంచులు, చంద్రయ్య ,పిడుగు నరసయ్య, గుండారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, ఆకుల రాజయ్య, వడ్లకొండ మల్లేష్ ,మతిన్ ఖాన్,ఎల్లయ్య తదితరులు సంతకాలు పెట్టి మంత్రి శ్రీధర్ బాబుకు అందజేశారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**- బిఆర్ఎస్ నాయకులు బాబు**

**తంగళ్ళపల్లి,జనవరి 5,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం గడ్డి లచ్చపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులకు బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసి స్థానిక నాయకులతో కలిసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ స్నేహపూరిత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని యువకులకు సూచించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు ఫ్రైజ్ మనీ,కప్స్ అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బల్లెపు సిద్ధన్న,కర్రోళ్ల బాలకిషన్,బల్లెపు ప్రశాంత్,కుక్కల బాలయ్య,బోండ్ల శ్రీశైలం, జంగ శేఖర్,బీపేట మల్లయ్య,బల్లెపు జలెందేరు, పుట్ట పర్శరాములుభామగారి పెద్దన్న,జెల్ల ప్రభాకర్,బల్లెపు శ్రీనివాస్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**





చెట్టుకు కారు ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి గంభీరావుపేట మండ లంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన కలకుంట్ల నవీన్ (26), అల్లెపు లక్ష్మి నర్సు(35) ఇరువురు కారులో మండల పరిధిలోని పెద్దమ్మ నుండి లింగన్నపేట వైపు వస్తుండగా కుర్దులింగంపల్లి తండా శివారులోని చెట్టుకు అదుపుతప్పి ఢీకొట్టారు. క్షతగాత్రులను తక్షణం 108 వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన ఇరువురు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపుల సీజ్

**చందుర్తి జనవరి 5 ప్రభాతవార్త :**



చందుర్తి మండలంలోని కట్ట లింగంపేట గ్రామ శివారులో అక్రమం గా 7 చోట్ల నిల్వ ఉంచిన దాదాపు 40 ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక డంపులను చందుర్తి ఎస్ఐ అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టుకొని సీజ్ చేశారు. అనంతరం పంచనామ కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఇసుక డంపులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. మోత్కుపల్లి జలంధర్ , ఈసరి శ్రీనివాసలకు,మోత్కుపల్లి దేవయ్య,లు ఇసుకను డంపు చేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బందిని కి ఇసుక డంపులు ఎవరు కూడా తరలించకుండా కాపలా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు, పోలీసులు ఇసుక డంపులపై దృష్టి సాధించడంతో ఇసుక స్మగ్లర్లు భయాందోళనకు గురవుతున్నారు.

# నేరాలు-దారుణాలు

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సాయం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని జాయిన్‌పల్లి గ్రామానికి చెందిన మణిదీప్ అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైయ్యాడు. విషయం తెలిసిన గ్రామానికి చెందిన ఇన్నోవేటర్ వెల్ఫేర్ సభ్యులు కాశిరెడ్డి మారుతి రెడ్డి, సంజీవ్ రెడ్డి, అవినాష్ రెడ్డి, మహర్షి, నాగరాజ్ రాజేష్, తిరుపతి రెడ్డి లు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బైకు నుండి కింద పడి యువకుడి దుర్మరణం

**ప్రభాతవార్త, జనవరి 05 ఇల్లంతకుంట:**

మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బత్తిని లింగయ్యకు ఇద్దరు కుమారులు . చిన్న కుమారుడు బత్తిని సాగర్ (22) గజ్వేల్ పట్టణములో ఏసి టెక్నిషన్ గా ఉపాధి పొందుతున్నాడు . పని ముగించుకొని బైకు పై ఇంటికి బయలు దేరిన సాగర్ రాత్రి కుక్క ఎదురు రావడంతో తప్పించబోయి వాహనం అదుపు తప్పి కింద పడడంతో తలకు తీవ్రమైన గాయలైనట్లు కుటుంబీకులు పేర్కొన్నారు . వెంటనే కొంతమంది వ్యక్తులు హైదరాబాద్ యశోద హాస్పిటల్ సాగర్ ను తరలించారు. అక్కడ సుమారు 10 లక్షలు వరకు వైద్య ఖర్చులు కావడము తో మెరుగైన చికిత్స కోసం నిమ్స్ కు తరలించారు. నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తల్లిదండ్రులు రోదిస్తూ పేర్కొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తంగళ్ళపల్లి,జనవరి 5,ప్రభాతవార్త:**




తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కొమరవెల్లి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత నాలుగు సంవత్సరాల క్రితం సొంత స్థలంలో అప్పులతో రేకుల షెడ్డు ఇల్లు కట్టుకున్నాడు.ఈ క్రమంలో సరైన ఉపాధి కూలీ దొరకకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పులు అధికమై మనస్థాపం చెంది గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ఉన్న మార్క్ పోను టవర్ ఎక్కి పైన నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతునికి భార్య లత,కూతురు,తల్లి బుచ్చవ్వ లు ఉన్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# మాజీ సర్పంచ్‌పై కేసు, రిమాండ్‌కు తరలింపు

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేధింపులకు గురి చేశాడని మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో మాజీ సర్పంచ్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ వివరించారు. వేములవాడ బాలానగర్‌కు చెందిన సయ్యద్ యాకూబ్ బి తన భర్త హైదర్‌పై పెట్టిన కేసులో ఆమెకు సహాయం చేస్తానని, వారి మధ్య ఉన్న సమస్యను పరిష్కరిస్తానని నమ్మబలికి కొనరావుపేట మండలం మంగళంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్ ఆమె వద్ద ఉన్న ఎఫ్ఐఆర్ కాగితాలు తీసుకొని, తనతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నాడని తెలిపారు. పోలీసులకు, కోర్టుకు డబ్బులు ఇవ్వాలని ఆమెను బెదిరించి, ఆమె వద్ద నుంచి 30వేల రూపాయలు తీసుకున్నాడని తెలిపారు. యాకూబ్ బికి ఆమె భర్తతో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని తరుచూ లైంగికంగా వేధించడం, అంతేగాకుండా లైంగిక వాంఛ తీర్చాలని వేధింపులకు గురి చేస్తున్నాడని యాకుబ్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ ఉప్పుల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలోని యాదవ సంఘ నాయకులు మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్, డైరెక్టర్ మొబిన్ పాషాను ఘనంగా సన్మానించారు. అలాగే మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి యాదవులకి ఇచ్చినందున వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆదే లక్ష్మిరాజం, ఆదే రవీందర్, ఆదే రమేష్ , మహేందర్, మ్యకల దుబ్బయ్య, తాలూకా అంజయ్య, రాచర్ల అంజయ్య కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీకీ నూతనంగా ఎన్నికైన సభ్యులకు సన్మానం

భీమారం, ప్రభాతవార్త:

ఉమ్మడి మేడిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుగా



ఎన్నికైన మిట్టపల్లి రాజారెడ్డి, డైరెక్టర్ లుగా ఎన్నికైన ఎలేటి మహేష్ రెడ్డి, సురకంటి రాజరెడ్డి, మామిడి రమా గంగారెడ్డి లను ఉమ్మడి మేడిపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, కోశాధికారి కాలగిరి రాజేందర్, మాజీ అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, కొప్పెర లింగారెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నేరెల్ల శ్రీనివాస్ రెడ్డి, కాటిపల్లి దశరథ రెడ్డి, అన్నెడ్డి తిరుపతి రెడ్డి మరియు మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజెన్లకు అండగా ఉంటా

-ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి,శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్లను,డైరీలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పురుష వృద్ధులకు ఆంధ్రప్రదేశ్ వలె తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో 50 శాతం రాయితీని తెలంగాణ ప్రభుత్వం కల్పించాలని,సీనియర్ సిటీజేన్స్ కు ప్రత్యేకంగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టంలో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించడానికి ,రైలు ఛార్జీల్లో సీనియర్ సిటీజేన్స్ కు ఆపి వేసిన రాయితీని పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని,హైదరాబాద్ లో,అన్ని జిల్లా,డివిజన్ కేంద్రాల్లో సీనియర్ సిటీజేన్స్ కార్యక్రమాల నిర్వహణ కోసం భవనాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి,ప్రభుత్వ నిధుల తో నిర్మించాలని,వృద్ధులకు అన్ని ప్రభుత్వ,ప్రభుత్వ సహాయం పొందుతున్న ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్సలు అందించాలని,వృద్ధాశ్రమాలు లేని జిల్లాల్లో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం సాయం చేయాలని ఎమ్మెల్సీ కి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,నారాయణ,యాకూబ్ హుస్సేన్,ఎం.డి.జాఫర్, బొబ్బటి కరుణ,తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వాసవి గార్డెన్ లో ఆదివారం అధ్యక్షులు మైలరపు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా వైశ్య సంఘము అధ్యక్షులు మైలరపు ల్నిబాద్రి హాజంయ్యారు. మొదట బోగి మంటలు వెలిగించి పాలు పొంగించి, ఇట్టి కార్యక్రమాలలో భాగంగా పిల్ల లకు డ్రాయింగ్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు పతంగులు ఎగుర వేయుట మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రకాల రంగుల తో మహిళలు ముగ్గులు వేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సింగిల్ , గ్రూప్ సంక్రాంతి రిలేటివ్ డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ,ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోట సుమన్ ,మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యవర్గం , ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,మండలం లోని వేంపేట గ్రామంలో అల్లూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్ పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి నర్సగౌడ్,మార్గం గంగాధర్, ఖాజా అజీమ్, యం.డి. జాకీర్,జెట్టి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శేఖరగౌడ్,ప్రవీణ్ కుమార్,అల్లూరి సురేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు గోపిడి రాజారెడ్డి,బద్దం స్వామి రెడ్డి, పెంటపర్తి శ్రీనివాస్, మదారి భూమియ్య, మారంపల్లి రమేశ్, జోగా జగన్, తుమల నరేందర్ రెడ్డి, ముసుకు శంకరరెడ్డి, కట్కామ్ ముత్యాలు, దానిరేకుల రమేశ్, కడుకుంట్ల అశోక్,నాయకులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయనను ఆదివారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని సుజిత్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు వాకిటి సత్యం రెడ్డి, కొమ్ముల చిన్నరెడ్డి,వెంకటగిరి పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కుల సంఘాల అభివృద్ధికి కృషి బిజెపి మండల అధ్యక్షుడు రాజపాల్ రెడ్డి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కుల సంఘాల అభివృద్ధి కి బిజెపి ఆధ్వర్యంలో కృషి చేస్తామని బీజేపీ మండలఅధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి అన్నారు. మండలం లోని కొండ్రికర్ల గ్రామంలో ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి కురుమ, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. నాలుగు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా రాజ పాల్ రెడ్డి మాట్లాడుతూ .. మండలంలోని ప్రతి గ్రామానికి ఎంపీ లాడ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కురుమ, యాదవ సంఘం సభ్యులు ఎంపీ అరవింద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, గంట రాజేశ్వర్, ఇల్లెందులశ్రీనివాస్, బద్దం గంగాధర్, సుఖేందర్ గౌడ్, మారు జనార్ధన్ రెడ్డి, ఎలేటి శ్రీను ,సబ్బని అశోక్, రాకేశ్ ,తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ ప్రకృతి శక్తి స్వరూపిణి


బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :

స్త్రీ ప్రకృతిని నడిపించే పంచ శక్తులకు మూలమని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఖిలఅష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంఖిలో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. పంచభూతాలు ఏ విధంగా సృష్టిని నడిపిస్తున్నాయో, ఆ పంచ శక్తులను ఇచ్చేటువంటి మాతృశక్తి స్త్రీ మూర్తిలోనే దాగుందన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, వడ్నాల రామారావు, భానుమూర్తి, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఘన సన్మానం

కథలాపూర్, ప్రభాతవార్త :



కథలపూర్ మండలం కేంద్రంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ కుమార్ ను కథలాపూర్ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కథలాపూర్ మండల యాదవ కుల బాంధవులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆదే లక్ష్మిరాజం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్, మండల అధ్యక్షులు ఆశన్న కథలాపూర్ మండల వివిధ గ్రామాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త బీర్పూర్:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహించారు. జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భగవంతుని సన్నిధానంలో పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని జగిత్యాల నియోజకవర్గం ప్రజలందరికీ మరిన్ని సేవలు అందించాలని రాజకీయాలలో మంచి ఉన్నత స్థానంలోకి చేరుకోవాలని అర్చన కార్యక్రమాలు నిర్వహించి పూజారులు ఆశీర్వాచనాలు అందించారు. ఎమ్మెల్సీ జన్మదినం సందర్భంగా పూజా కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ చేపించి పండ్లు పంపినీచేశారు. కార్యక్రమానంతరం జగిత్యాల లో జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా తలపెట్టిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమానికి పుట్టినరోజు వేడుకలకు మండలం నుండి పెద్ద ఎత్తున భారీ ర్యాలీతో అంగరంగ వైభవంగా కాంగ్రెస్ జెండాలను ఊరేగిస్తూ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెరుపురి సుభాష్ యాదవ్, మాజీ యూత్ అధ్యక్షులు మలురెడ్డి, ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు జితేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ రమేష్,మాజీ ఎంపీటీసీ తిరుపతి మల్లిశ్వరి,యూత్ అధ్యక్షులు అఖిల్ గౌడ్, మాజీ సర్పంచులు బనక శంకర్, మొండయ్య, శేఖర్, లక్ష్మి నారాయణ, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్ యూత్ నాయకులు అర్షకోట నర్సింగారావు (బంటీ) వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మేధావుల సంఘీ భావ మహాసభను విజయవంతం చేయండి

**మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవంపల్లి రాములు**

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో పట్టణ అధ్యక్షులు బొల్లరపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ కార్య క్రమానికి సభ అధ్యక్షులుగా నక్క సతీష్ వ్యవహరించారు ముఖ్య అతిథిగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవంపల్లి రాములు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం...ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే " వేల గొంతులు..లక్ష డప్పులు" మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ప్రతి మాదిగ తమ తమ గ్రామాల నుండి ఇంటికి ఒక డప్పుతో లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి మన సాంస్కృతిక కళా ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు.మన ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పాలి దానికి మాదిగ ఉద్యోగులు ముందుండి నడిపించే విధంగా కార్యాచరణ చేపట్టాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ అసంపల్లి, భూమయ్య,దుమల శంకర్,మల్లరపు రాజయ్య, రామడుగు రవీందర్, బొల్లె చిన్నయ, మరంపల్లి,ఆంజనేయులు,తిరుపతి,దాసరి, వంశిక్రిష్ణ, యంయస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీస్ జిల్లాఅధ్యక్షులు,సురుగు శ్రీనివాస్ మాదిగ, కళాకారుల జిల్లా అధ్యక్షులు, మరంపల్లి, శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి, మల్యాల సతీష్,జిల్లా ప్రతినిధి బెజ్జంకి సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రమేష్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్ సీనియర్ నాయకులు బాలే శంకర్ ,బొల్లె గంగారాం,ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్ జగిత్యాల నియోజకవర్గ కో ఇన్చార్జి పోడేటి సునీల్ అర్బన్ మండల ముఖ్య సలహాదారులు సంగేపు ముత్తు, కోరుట్ల మండల అధ్యక్షులు కుంటల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు మోర్తాడ్ రాజశేఖర్, ఎండపల్లి మండల అధ్యక్షులు చెన్న కుమార స్వామి జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ పాల్గొన్నారు



# అనాథ పిల్లలకు పది వేల రూపాయలు అందజేసిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :**



వారం రోజుల క్రితం తల్లిదండ్రులు ఇద్దరు ఆర్థిక అంశాలతో గొడవవడి క్షణికావేశంలో ఉరి వేసుకొని చనిపోయారు, పిల్లలు అనాథలైనారు. సమాచారం తెలుసుకొని జగిత్యాల జిల్లా సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్ వరంగల్ నగరం లోని గిర్మాజిపేట, లక్ష్మీపురం వీధికి వెళ్ళి ఓని తిరువతమ్మ రమేష్ మృతుల పిల్లల చదువు కోసం 10వేల రూపాయలు అందజేసి, కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లల చదువు పూర్తి అయ్యేవరకు ఆర్థిక సహాయం అందజేస్తానని శివ శంకర్ హామీ ఇచ్చారు. పిల్లల పెద్దనాన్న మరియు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల గ్రంథాలయంలో విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేసిన కరీంనగర్మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి మదనం గంగా ధర్ డి.ఎస్.పి (వి ఆర్ ఎస్) జగిత్యాల పట్టణంలోని గ్రంథాల యమును సందర్శించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియజేసారు.తను చిన్ననాటి నుండి తినడానికి తిండిలేక ఉండ డానికి ఇల్లులేక బాల్యములో జరిగిన సంఘటనలు గుర్తు చేసారు.విద్య వినయే నవర్ధతే సృజనత్మాకత ఉండాలి, అలా ఉంటే ఏదైనా సాధిస్తారు అని చెప్పారు. అలాగే తనకు చట్ట సభలలో అవకాశమివ్వాలని కోరారు.మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గుర్తు చేయడం జరిగింది.ఇందులో విధాత హాస్పిటల్ మేనేజ్మెంట్ నామ్ శంకర్,శనిగరపు.మహేష్, కల్లెం లక్ష్మణ్ దేవ రాజం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో అయ్యప్ప పడిపూజ

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :**

స్థానిక కృష్ణ నగర్ లోని షిరిడి సాయిబాబా మందిరంలో, శ్రీ అయ్యప్ప భజన మండలి వార్షికోత్సవ వేడుకలు, అయ్యప్ప పడిపూజతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి వార్షికోత్సవానికి, స్వర్గీయ గొల్లపల్లి రాజా గౌడ్ కుమారులు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్ దాతలుగా వ్యవహరిస్తున్నారు. ఆలయ అధ్యక్షులు, డాక్టర్ సతీష్ కుమార్, గురు స్వాములు మానాల కిషన్, నీలం దశరథరెడ్డి, మార కైలాసం, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, కంచి కిషన్, సాన ప్రభాకర్, భక్తులు, మాతలు పాల్గొన్నారు. గాయకులు భజనలు చెప్తుంటే, శ్రోతలు మంత్ర ముద్దులయి అయ్యారు, ప్రతి సంవత్సరం పూర్ణిమ సౌండ్స్ వారు ఉచితంగా వాయిద్య పరికరాలు అందిస్తున్నారని, నిర్వాహకులు తెలిపారు.



## జగిత్యాల వార్త

# జనవరి 11న అలిశెట్టి రాష్ట్ర సాహిత్య పురస్కారాలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో జనవరి12 తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి పురస్కరించుకుని జనవరి 11 న స్థానిక శివసాయి రెసిడెన్సీలో అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందజేస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటిరాజు, ప్రోగ్రామ్ కన్వీనర్ ఏ.వి.ఎన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు బలగం చిత్రం ఫేం బలగం సత్తన్న విచ్చేస్తున్నట్లు తెలిపారు. పురస్కా రాల గ్రహీతలు ప్రముఖ కవి, రచయి తడాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ కరీంనగర్, డాక్టర్ పొన్నం రవిచంద్ర కరీంనగర్, రచయిత గాయకులు టి. మురళి మధు కరీంనగర్, ప్రముఖ రచయిత్రి డాక్టర్ రాధ కుసుమ హైదరాబాద్, డాక్టర్ డి. వాణి హైదరాబాద్, మాదారపు వాణిశ్రీ హన్మకొండ లకు ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు సంధాన కర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, వంగ గీతారేడ్డి, నమిలికొండ సాకేత తెలిపారు. కార్యక్రమానికి కవులు, కళాకారులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# జనహృదయ నేత జీవన్ రెడ్డికి జన్మదిన వేడుకలు

**మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**రాయికల్ ప్రభాతవార్త :**



రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో పట్టణ,మండల మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జనహృదయనేత కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో వుండి నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన జనహృదయనేత జీవన్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గోపి మాధవి,పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,రజిత, లావణ్య,వర్షిని,శనజ,విశాలి,లత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్,మాజీ సర్పంచ్ రమణ రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన ప్రదాత గణేష్‌కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన సామాజిక వేత్త, రక్తదాన ప్రదాత కటుకం గణేష్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందుకోగా అడ్లగట్ల గంగాధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోరుట్లలో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒకప్పుడు రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పుడు గత 17 ఏళ్ల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని పేర్కొన్నారు. ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఫంక్షన్ హాల్ యజమాని కటుకం జగదీశ్వర్, అబాకస్ శిక్షకులు అడ్లగట్ల గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

కోరుట్ల టౌన్ ప్రభాత వార్త:



పట్టణంలోని మా ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ లో కోరుట్ల ప్రెస్ క్లబ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా ఉపాధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు లయన్.ముబీన్ సహకారంతో ఆదివారం రోజున నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించగా, వారిలో 52 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించారు.వారికి ఉచిత రవాణా భోజన వసతులతో కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరాన్ని డా.అనూప్ రావు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబెర్,ముక్కెర చంద్రశేఖర్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,లయన్ పూదరి దత్తాగౌడ్ లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య నిపుణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగరి వంశీ కృష్ణ షుగర్ టెస్ట్ కిట్ బహుకరించారు.అందరికి ఉచితంగా షుగర్ టెస్ట్ చేశారు.

## ధరూర్ లో ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలంలోని ధరూర్ గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ధరూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శీలం సురేందర్ ఆధ్వర్యంలో ధరూర్ గ్రామ మాజీ సర్పంచ్ శీలం మల్లేశం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా అలి గుమ్మల భుచ్చిరాజం గ్రామ కాంగ్రెస్ నాయకులు సమాక్షంలో జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి ధరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు అనంతరం వాల్మీకి అవాసంలో నిరుపేద పిల్లలకు నాణ్యమైన విధ్యను అందిస్తూ ఎందరో పేదపిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న వాల్మీకి అవాసానికి ఒక రోజు నిర్వహణ అందించారు ఈ కార్యక్రమంలో ధరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మహేష్ శివ తిరుపతి అఖిల్ మల్లేశం శ్రీనివాస్ గంగరాజం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌కు సేవా పురస్కారం

కోరుట్ల , ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు ఎడ్ల రాజశేఖర్ సేవ పురస్కారం అందుకున్నాడు. రాజశేఖర్ గత 4 సంవత్సరాలుగా కోరుట్ల చుట్టుపక్కల ఉన్నటువంటి నిరు పేదలకు, కోరుట్ల పట్టణంలో తాత్కాలిక నివాసం ఏర్పర్చు కున్నటువంటి వలస కూలీలకు మరియు నిరాశ్రయ వృద్ధులకు వివిధ రకాలుగా సేవలు అందిస్తు న్నందుకు గాను పండుగ సాయన్న స్మారక ట్రస్టు వారు గుర్తించి సేవ పురస్కారానికి ఎంపిక చేశారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్,హైదరాబాదు లో పండుగ సాయన్న రాష్ట్ర స్థాయి సేవా పురస్కారం అందించి, ఘనంగా సత్కరించారు. రాజశేఖర్ సేవా పురస్కారం పొందిన పట్ల స్నేహితులతో పాటు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాజశేఖర్ ఖిఖిప్రభాతవార్తతో“ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతానని, తనకు అవార్డు ప్రధానం చేసిన పండుగ సాయన్న స్మారక ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



టిఎస్ యూటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో జిల్లా బాధ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యా రంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పర్కాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, ఉపాధ్యక్షుడు గందమనేని మహేందర్ రావు, జిల్లా కార్యదర్శి ఆడేపు శివ కుమార్, పొలాస మల్లేశం, వంగ మల్లేశం, తిరుపతి జాదవ్, కోటగిరి లక్ష్మణ్, మూలిగే శంకరయ్య, వద్యరపు మధుసూదన్, గొల్లపల్లి శ్రీనివాస్, గాలిపల్లి సంతోష్, చకిలం మునీందర్ తదితరులున్నారు.

## జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దుబ్బ రాజన్న ఆలయం లో ప్రత్యేక పూజలు

సారంగాపూర్, ప్రభాతవార్త:



మండలం లో పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజన్న ఆలయం లో ఆదివారం మాజీ మంత్రి వర్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేశారు అంతకముందు ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు, రేచపల్లి గ్రామం లో జీవన్ రెడ్డి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేశారు బాణసంచా పేల్చారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండ్ర రామచంద్రా రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సరళ, ఇబ్రహీం ,బొడుగం తిరుపతి రెడ్డి ,ప్రసాద్ గౌడ్.రామడుగు రవి, ఆనంద్ రెడ్డి,అసదిరాజన్న్, నర్సింహారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, ఉపాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, బేర మహేష్,,బాస మల్లన్న,తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల వార్త



## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జడ్జి పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి జగిత్యాలజగిత్యాల యస్. నారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్ నంది నరసింహ చారి జడ్జి గారికి ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేసి, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎం .విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడపెల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొరాయి ఉత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కొట్టాయి ఉత్సవం, వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ పద్మావతి సహిత వేంకటేశ్వర స్వామి కళ్యాణ“ మహోత్సవము పట్టణానికి చెందిన కొత్త సురేష్ స్వరూప దంపతుల వ్యవసాయ క్షేత్రంలో వైభవంగా జరిగింది. స్వామి అమ్మ వాళ్ళ ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కనుల పండుగ కళ్యాణం చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్, ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నరసింహ చారి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ తోట శారద లింగారెడ్డి, వెంకటాపూర్ ఆలయ మాజీ చైర్మన్ రాజేష్, శ్రీ వెంకటేశ్వర భజన మండలి, ఆండాలు గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రవక్త జీవిత చరిత్ర క్విజ్ పోటీ విజయవంతం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో , ఏజెయం కన్వెన్షన్ హాల్‌లో, సర్వెంట్స్ ఆఫ్ ఉమ్మా వారిచే మహమ్మద్ ప్రవక్త పై వ్రాత, ఇస్లామిక్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 417మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హజ్రత్ ముఫ్తీ సయ్యద్ మజర్ అల్‌ఖాసిమీ సాహిబ్ నక్షబంది దామత్ బరాకథమ్ అల్ అలియా మాట్లాడుతూ విద్యార్థులు తమ కష్టాన్ని కొనసాగించాలని, కష్టపడి పనిచేస్తే భగవంతుని దయతో అన్ని రంగాల్లోనూ, అన్ని చోట్లా ముందుంటారని విద్యార్థులకు సూచించారు. అలాగే, మీరు ఇలాంటి మతపరమైన క్విజ్ లలో పాల్గొని ప్రవక్త జీవిత చరిత్ర తెలుసుకొని మానవతావాదం మరియు కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముఫ్తీ ముజీబ్ ఉర్ రెహమాన్ కష్మి, మోలానా అబ్దుల్ కరీం, మోలానా ముసద్దిక్, హాఫిజ్ ముబషీర్ ఆలం ఖాన్, మోలానా అబిడ్స్ సహాబ్ యూసఫ్ అలీ, ఎండి వాజిద్, ఎండి కరీంఉద్దీన్, ఎండి .రఫీ ఐజాజ్, అబ్దుల్ రహీం,గౌస్ ఉర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ భవన్ కూడ కబ్జా చేశారు

- కోట్లాది రూపాయల విలువ భూములు కబ్జా చేశారు
- భయపడుతూనే గంభీరంగా మాట్లాడుతున్న కెటిఆర్
- వ్యవసాయ సాగు భూములకే రైతుభరోసా
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, జనవరి 05, ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ భవన్ కూడ కబ్జాకు గురైందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ భవన్‌కు ఇచ్చిన భూమి ఎంత...? అందులో కట్టిన భూమి ఎంతని ఎంత కబ్జా చేశారో గుండెమీద చేతులు వేసుకుని చెప్పాలని కెటిఆర్‌ను డిమాండ్ చేశారు. ఇప్పటికే సిరిసిల్ల ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రైంటైమ్ లోకేషన్‌లో ఎకరాకు రెండు, మూడు కోట్లు పలికే భూములను కబ్జా చేశారని ఆరోపించారు. ఒక వైపు గంభీరంగా మాట్లడుతూనే లో లోపల కెటిఆర్ బయపడుతున్నారని, కాదేది కవితకు అనర్హం అన్నట్లుగా కాదేది భూకబ్జాకు అనర్హమన్న చందాగా బిఆర్ఎస్ భూకబ్జా బాగోతాలు బయటపడుతున్నాయని విమర్శించారు. జంగ్ బూములు, సిపాయి భూములు, పోరంబోకు, పంచరాయి, శికం, లావుని పట్ట, దేవాలయ, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని సుమారు 1000 ఎకరాలు కబ్జా చేస్తే మా ప్రభుత్వం ఇప్పటికే పావలా భూమి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సిరిసిల్ల చుట్టూ పక్కలా ఇంత భూమి కబ్జా చేస్తే హైదరాబాద్ చుట్టుపక్కల ఇంకెంత భూమి కబ్జా చేయాలని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో ఈడీ, ఐటీ నోటీసులు ఇస్తే మొదట లాయర్ ను మాట్లాడుకుంది నువ్వు కాదా? అని ప్రశ్నించారు. మీ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, టెలిఫోన్ ట్యాపింగ్ వంటి అనేక స్కాములు చేశారని ఆరోపించారు. గోర్లు, బర్లు, చేపలు ప్రతి పథకంలో స్కాములు చేశారని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ చెసి సినీ తారలు, జడ్జిలు వేములవాడలో నా మాటలు కూడా విన్నారని చట్టం తన పని తను చేసుకపోతే ఎందుకు భయమంటూ ద్వజమెత్తారు. కెటిఆర్ నీ వరకు మీ వారి వరకు వస్తే ఆదరాబాదరాగా మాట్లాడుతున్నారని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇతరులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఈ తాటకు చప్పులకు భయపడే వారు ఎవరూ లేరని పెర్కోన్నారు. మీలాగా మీ అనుచరుల లాగా మా నాయకులు ఎక్కడా కూడా కబ్జాలో చేయడం లేదని తెలిపారు. మొన్నటి రోజున అసెంబ్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానం ప్రవేశ పెడుతున్నాం సభకు రావలసిందిగా స్పీకర్ కెసిఆర్ కు స్వయంగా ఫోన్ చేస్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. నాలుగుసార్లు సమావేశం నిర్వహిస్తే ఏదో చుక్క తెగిపడ్డట్లుగా ఒకసారి వచ్చివెళ్లారని సభకు ఒక్కసారి కూడా రాకుంటే అనర్హత వేటు పడుతుందనే భయంతో వచ్చారని విమర్శించారు. మీ సూచనలు సలహాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినా కెసిఆర్ సభకు రావడం లేదని అర్హులైన వారికి రైతు భరోసా ఇస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలను ఖరారు చేయడం జరిగిందని రాళ్ళకు రప్పలకు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయం చేసుకునే వారికే ఇస్తున్నామని రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిందన్నారు. కేటీఆర్ చిటికీ మాటికి మా నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదని మీ హయాంలో చాలా కుంభకోణాలు జరిగాయి కాబట్టే విచారణ చేస్తున్నామని తెలిపారు. తప్పు చేసినవారికి చట్ట పరంగా చర్యలు తప్పవనిపేదవారి జోలికి ప్రభుత్వం పోదని స్పష్టం చేశారు.కొత్తగా ఎమ్మెల్సీ కవిత బిసి నినాదాన్ని ఎత్తుకుందని విమర్శించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ వెలుముల స్వరూప, నాయకులు నెరేళ్ళ శ్రీకాంత్ గౌడ్, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

# పట్ట భద్రుల సంక్షేమమే ప్రధాన ఎజెండా

-విలేకరుల సమావేశంలో ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి సోదరుడు రవీందర్ రెడ్డి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో గత 35 సంవత్సరాలకు పైగా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యా రంగానికి దిక్సూచిగా నిలిచిన ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఈనెల 7వ తేదీ మంగళవారం రోజున తమ స్వగ్రామమైన కొడిమ్యాల మండలంలో పర్యటిస్తారని నరేందర్ రెడ్డి సోదరుడు రవీందర్ రెడ్డి ఆదివారం రోజున మండల కేంద్రంలోని జస్టిస్ కుమారయ్యా కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. విద్యారంగంలో 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవం కలిగిన విద్యావేత్త, ఆనాడు ఆంధ్ర కళాశాలలకు దీటుగా విద్యాసంస్థలను ఏర్పాటు చేసి తెలంగాణలో గుర్తింపు పొందిన విద్యాసంస్థలుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత సమాజానికి సేవ చేయాలని దృక్పథంతో పట్టభద్రుల సమస్యలను తీర్చడానికి పట్టభద్రుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పట్టభద్రుల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లా పరిధిలోని 42 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పట్టభద్రులతో ముఖాముఖిగా కలుస్తూ తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తున్న నరేందర్ రెడ్డి తన స్వగ్రామమైన కొడిమ్యాల మండలంలో క్షేత్రస్థాయిలో పట్ట భద్రులను కలవడానికి మంగళవారం రోజున విచ్చేస్తున్నారని రవీందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థికి స్వాగతం పలకడానికి భారీ ఏర్పాటు చేయడం జరిగిందని వివిధ సంఘాల ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం ఉంటుందని, సుమారు 200 బైక్ లతో నమిలకొండ గ్రామం నుండి వివిధ గ్రామాలను



కలుపుతూ ర్యాలీ ఉంటుందని, కుల సంఘాల ప్రతినిధులచే స్వచ్ఛంద సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రేయోభిలాషులు కార్యకర్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు, మండల పరిధిలోని పట్టభద్రులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపి పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా ఎమ్మెల్సీగా కొడిమ్యాల వాసిగా గెలుపొందితే కొడిమ్యాల మండలంను తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తారని రవీందర్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల చైర్మన్లు అధినేతలు మండలంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశిని సాధారణ సెలవుగా ప్రకటించాలి

రాయికల్ ప్రభాతవార్త :

హైందవ సాంప్రదాయంలో సాధారణంగా సంక్రాంతి మినహా పండుగలన్నీ చాంద్రమానం ప్రకారం చేసుకుంటామని వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మాత్రం సూర్య గమనం ఆధారంగా నిర్ణయిస్తారని, సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన నాటినుంచి ధనుర్మాసం మొదలవుతుందని, ధనుర్మాసంలో వచ్చే శుక్ల ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని అంటారని ఇది కొన్ని సందర్భాల్లో మార్గశిర మాసంలో, కొన్నిసార్లు పుష్యమాసంలో వస్తుందని, ఇదే రోజు శ్రీ మహావిష్ణువు వైకుంఠ ఉత్తర ద్వారం నుంచి ముక్కోటి దేవతలకు దివ్యదర్శనం అనుగ్రహించాడని పురాణ కథనాలున్నాయని, అందుకే వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని ఈ పర్వదినం వేకువ జామున వైష్ణవ శైవ క్షేత్రాలలో భక్తులు ఉత్తర ద్వారం నుంచి దేవుడిని దర్శించుకుంటారని ఇది హిందువులకు అన్ని పండుగల మాదిరిగా నే అత్యంత పవిత్రమైన భక్తి శ్రద్ధలతో జరుపునే పండుగ అని రాష్ట్ర దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు ఏకాదశి ఉపవాసం పాటిస్తూ ఘనంగా ఈ పండుగ జరుపుకుంటారని ప్రతీ సంవత్సరం వచ్చే ఇంత పవిత్రమైన పండుగ ను రాష్ట్ర ప్రభుత్వ సాధారణ సెలవు గా ప్రకటించాలని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.




# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

-జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

-పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భారీ ఎత్తున రక్తదానం చేసిన యువకులు

జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు జగిత్యాల లో భారీగా వెలసిన ప్లెక్సీలు భారీ ర్యాలీ , 5000 మందికి అన్నదానం జనజీవనుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జనజీవనుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు..పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి వారి ప్రసాదం శేష వస్త్రం స్వామి వారి చిత్ర పటాన్ని వారికి అందజేశారు. అనంతరం జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా భారీ సంఖ్యలో యువకులు కార్యకర్తలు రక్తదానం చేశారు రక్తధాతలకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే లక్ష్మి కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి కృప కటాక్షాలు వారి పైన ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ప్రజాసేవ పరమావధిగా పనిచేశాడని పదవిలో ఉన్న లేకపోయినా ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి సేవకే అంకితమయ్యాడు తప్ప పదవుల కోసం ఏనాడు ప్రయాస పడలేదని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులను మనం జీవితంలో ఎక్కడ ఎప్పుడూ చూడలేమని ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలే తెలుసుకుంటూ ఎంత దూరం ఏ ప్రాంతం వెళ్లిన వెంటనే జగిత్యాల చేరుకొని నియోజకవర్గ ప్రజలు మంచి చెడులు చూసుకోవడం తప్ప వేరే ఆలోచన ఉండదని అందులో భాగంగా అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక స్థానం ఉన్నదని జేఎన్టీయూ కాలేజీ మొదలుకొని నా సెంటర్ మహిళా డిగ్రీ కళాశాల పొలాస వ్యవసాయ కళాశాల పశువుల దావకాన తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకుంటూ పోతే సమయం సరిపోదని పేర్కొన్నారు ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి అనేకమంది ప్రజలు నాయకులు కార్యకర్తలు మహిళలు ఉద్యోగులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కలిసి శాలువాతో సన్మానం చేసి పూలబోకి అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రజా సేవ కి అంకితమై పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని ఎప్పుడు ఎవరిని భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధితోపాటు సహాయ సహకారాలు అందించడమే తన గుణమని పేర్కొన్నారు. అనంతరం జై చాలా నియోజకవర్గంలోని సర్పంచులు ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపిటీసీలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా 5000 మంది అన్నదానం కార్యక్రమంలో పాల్గొని జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ పొలాస నందయ్య బండ శంకర్ పొలాస మాజీ సర్పంచ్ రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గాజుల రాజేందర్ దుర్గయ్య, కమటాల శ్రీనివాస్ రేపల్లె కృష్ణ రమేష్ రావు ఉప్పల అశోక్ కుమార్ మహిపాల్ స్వామి రెడ్డి రాజేష్ , కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటా

**స్థానిక ఎన్నికల్లో ప్రతి పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయాలి..**

**ఎంపీ ఎన్నికల్లో పార్టీకి ద్రోహం చేసిన వారిని వదలను..**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..**



**మానకొండూర్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటానని, రాబోయే రోజుల్లో వారికి సముచిత స్థానం ఉంటుందని పార్టీకి ద్రోహం చేస్తే తక్షణమే పార్టీ నుండి తొలగించడం జరుగు తుందని మానకొండూరు ఎమ్మెల్యే , డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం మానకొండూర్ మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర చారి ఆధ్వర్యంలో కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనస భ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పది లక్షల వరకు రాజీవ్ ఆరో గ్యశ్రీ, ఐదు వందలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు, సన్న వడ్లకు బోన స్, దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి 24 లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీదే అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి హామీని నెరవేర్చ డానికి కృషి చేస్తుంది అని తెలిపారు అంతేగకుం డా రైతు కూలీలకు సంవత్సరానికి రు.12000, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కూడా సంక్రాంతి పండుగ తర్వాత ప్రారంభిం చబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాల్సి న బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులదే అని అన్నారు. మానకొండూర్ మండలంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో మంచి మెజారి టీ తో గెలిపించారు,కానీ ఎంపీ ఎన్నికల్లో అభ్యర్థి ఓటమి ఫలితాలు కొంత బాధ కలిగించాయని ఎన్నికల్లో పార్టీకి ద్రోహం చేసిన ఏ ఒక్కరిని వదలనని హెచ్చరించారు. పార్టీ ద్రోహులను గుర్తించి తక్షణమే పార్టీ నుంచి తొలగిస్తానని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి పల్లెలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి అందరూ సిద్దంగా ఉండాలన్నారు. మీరు అంద రూ నా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేశారు మీ గెలుపు కోసం మిమ్మల్ని నాయకులుగా తయారు చేసే బాధ్యత నాదే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మద్ది ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎస్ఎల్ గౌడ్, చలిగంటి సంపత్, శ్రీనివాస్ రెడ్డి,కనకం అశోక్, కోండ్ర సురేష్, రేమిడి తిరుపతి, మల్లికార్జున్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పద్మనాయక కళ్యాణ మండపంలో సంక్రాంతి ముగ్గుల పోటీ

**ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు గుర్తుకొచ్చే పండగ... నగర ప్రజలందరికి ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలపిన నగర మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు. నగర ప్రజలు సంక్రాంతి పండగను కుటుంబ సమేతంగా సంతో షంగా జరుపుకోవాలని అన్నారు. కరీంనగర్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని పద్మనాయక కళ్యాణ మండపంలో వెలమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి అపర్ణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు వివిధ రకాలుగా వేసిన ముగ్గుల పై యాదగిరి అపర్ణ రావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం తన చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మరో వైపు అమ్ము స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు సుజాత రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు మాట్లాడుతూ... సంక్రాంతి పండగ అంటేనే అందరికి గుర్తుకు వచ్చేవి ముగ్గులు పిండి వంటకాలు అన్నారు. మహిళలు, యువతులు అందమైన రంగవల్లులు వేసి ఆనంగంగా పండగను జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ సంక్రాంతి పండుగ ను కూడ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజలందరికి ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ, మహిళలు పాల్గొన్నారు.

# రేకుర్తి ఆసుపత్రికి సందర్శన హై కోర్టు జడ్జి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

హైకోర్టు జడ్జి శ్రీ ఇ వి వేణు గోపాల్ ఆదివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి ని సందర్శించారు. వారి తో పాటు ట్రస్ట్ కార్యదర్శి ప్రకాష్ హోళ్ల, కోల అన్నా రెడ్డి ట్రస్ట్ సభ్యులు , ముక్క శరత్ కృష్ణ, మ్యడం శివక్నాత్,బట్టు వినోద్ మరియు ఇతర లయన్ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. కొండ వేణు మూర్తి చైర్మన్ ఆసుపత్రి పలు విభాగాలు జడ్జికి చూపించారు. ఆసుపత్రి లోని పరికరాలు, శుభ్రతను చూసి అభినందించారు. ఆసుపత్రి సేవలను గుర్తించి ఆసుపత్రికి ఒక లక్ష రూపాయలు డొనేషన్ ఇచ్చారు. సైదం తిరుపతి, మలేషియా వాసి, తెలంగాణ మలేషియా అసోసియేషన్ అధ్యక్షుడు ఆసుపత్రికి 50,000 డొనేషన్ అందించారు.



## అనూప్ నంభోత్రిని సన్మానించిన ఆలయ కమిటీ



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రానికి చెందిన అనూప్ నంభోత్రి , రాఖాడి ఆదివారం రోజున కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీవిజయదుర్గదేవి దేవాలయ అమ్మవారి దర్శించుకున్నారు. గురు స్వామి అనుప్ నంభోత్రి , రాఖాడిలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధుడు, డాక్టర్ వసంతరావు (డిఎంఅండ్ హెచ్ ఓ రాజన్న సిరిసిల్ల) ,రామ్ శంకర్, సంతోష్ ,సత్యం,హరి హర చారీ తదితరులు పాల

## అనియత విద్య బోధకుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి అనీయత విద్య బోధకులు, (నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ స్టేట్ తెలంగాణ) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావురాష్ట్రస్థాయి అనియత విద్యా బోధకుల మరియు సూపర్వైజర్ల సమావేశము నేడు కరీంనగర్ జిల్లాలో నందిని స్కూల్లో సమావేశం జరిగినది పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు మాట్లాడుతు రాష్ట్రంలో ఉన్నటువంటి అనియత విద్య బోధకుల సమస్యను శాసనమండలిలో లేవనెత్తి మొదటి గొంతుగా నేనే ఈ సమస్య పరిష్కారం కోసానికి కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కె సమిరెడ్డి గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసిర్ హమ్మద్, కార్యవర్గ సభ్యులు వి.సత్యనారాయణ,భాస్కరు ధర్మారావు జిల్లా అధ్యక్షులు అంజయ్య, యూసఫ్ ఖాన్, ఈ సమావేశానికి చాలా అధిక సంఖ్యలో అనియాత విద్యా బోధకులు సూపర్వైజర్లు హాజరు కావడం జరిగింది 22సంవత్సరాల సమస్యను ఈరోజు దానిపై చర్చ చేయడం జరిగినది భవిష్యత్తు కార్యాచరణ ఆలోచన చేసి దీన్ని హైకోర్టు ద్వారా మన సమస్య పరిష్కారం కానికి కృషి చేస్తామన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** జిల్లా వ్యవసాయ శాఖ, నాల్గవ తరగతి ఉద్యోగులు, అంద ఉద్యోగల సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్,డైరిని ఆవిష్కరించా రు. నగరంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిం చారు. సంఘానికి సంఘ కార్యక్రమాలకు కట్టుబడి సంఘటితంగా పనిచేయాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :** పటేల్ మిత్ర సంఘం బొమ్మకల్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర హైర్ట్ జస్టిస్ ఈ వి. వేణుగోపాల్, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కర్ణాటక డాక్టర్ బట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు, బొమ్మకల్ గ్రామ మున్నూరుకాపు సంఘం నాయకులు పల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** యాభై ఏళ్ల రాజకీయ జీవితం నిరంతరం ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని, భవిష్యత్తులో ప్రభుత్వంలో కీలక బాధ్యతలు పొందాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు.ఆదివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పలుమార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా ప్రజల మధ్యలోనే ఉండే నిరాడంబర నాయకుడు జీవన్ రెడ్డి అని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి,కుర్ర పోచయ్య,జీడి రమేష్, సలీమొద్దిన్,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్,మూల జైపాల్,జ్యోతి రెడ్డి, మెరాజ్,షేహెన్నా,అష్రఫ్,అజ్మత్, మహమ్మద్ భారీ,ఇమామ్,రాజ్ కుమార్, నదీమ్,బషీర్,మాసుమ్ ఖాన్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.



## పారమితలో విజ్ కిడ్ కాంటెస్ట్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ కి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కాంటెస్ట్ ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా కరీంనగర్, వరంగల్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలోని వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 1400 కి పైగా విద్యార్థులు ఈ పరీక్ష ని రాసారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరైన వివిధ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలను, పారమిత పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను గురించి చక్కగా వివరించారు.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పాఠశాలల చైర్మన్ డా++ ఇ.ప్రసాదరావు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని , నేర్చుకోవాలనే ఆసక్తిని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి విద్యార్థులలో గణితం, సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మానకొండూర్,ప్రభాతవార్త:** వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడుతున్న దినపత్రిక వార్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, చలిగంటి సంపత్, ఎస్ఎల్ గౌడ్, గసిగంటి సంపత్, కనకం అశోక్, ఎడ్ల శ్రీధర్, కోండ్ర సురేష్, శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర సతీష్, గుజ్జ ప్రభాకర్, బుర్ర శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మానకొండూర్ మండల వార్త రిపోర్టర్ రుద్రవరం బాబు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సమతా సైనిక్ దళ్ శిక్షణ శిబిరం



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** సమతా సైనిక్ దళ్ కరీంనగర్ జిల్లా మార్షల్స్ ఎలుక అంజనేయులు మామిడి విద్యాసాగర్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దినోత్సవం ముగింపు సందర్భంగా ఆదివారం మండలం లోని ఇందిరానగర్ గ్రామంలో ఒక్కరోజు సమతా సైనిక్ దళ్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది కార్యక్రమంనికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ రామచందర్ ట్రైనింగ్ మాస్టర్ నాగభూషణం హాజరై మాట్లాడుతూ సమతా సైనిక్ దళ్ విధివిధానాలను దేశ జాతి ఐక్యత కోసం అనగారిన ప్రజల హక్కుల కోసం, సమానత్వం కోసం సమతా సైనికులు పనిచేస్తారని తెలిపారు..కార్యక్రమంలో.. జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, నాయకులు దామెర సత్యం, బుద్దిస్ట్ సొసైటీ కరీంనగర్ జిల్లా బాధ్యులు పాతకుల భూమయ్య, సుంక నరేందర్, విజేందర్, ఉండుంటి అశోక్, దొంత తిరుపతి, కనకయ్య, రొడ్డ రమేష్, మహేష్ జెల్ల సాయికృష్ణ, దొంత శంకర్, చెవుల తిరుపతి, లింగం కుమార్, ప్రవీణ్ రజినీకాంత్, సమతా సైనికులు తదితరులు పాల్గొన్నారు

## చైతన్య యూత్ క్లబ్ సర్వసభ్య సమావేశం



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** చైతన్య యూత్ క్లబ్ ద్వారా పేద ప్రజలకు ఆదుకునేలా సామాజీక సేవా కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్ నూతన అధ్యక్షులు మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ 33 వ డివిజన్ భగత్ నగర్ లో ఆదివారం రోజు చైతన్య యూత్ క్లబ్ సర్వ సభ్య సమావేశం జరిగింది. సర్వ సభ్య సమావేశానికి మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్వ సభ్య సమావేశానికి సభ్యులందరు హాజరై హడక్ కమీటీ వేశారు. కమిటీ నూతన అద్యక్షుడిగా మేయర్ యాదగిరి సునీల్ రావు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులను, ప్రధాన ఉపాధ్యక్షుడు, ఉపాధ్యక్షడును నియమించారు. చైతన్య యూత్ క్లబ్ సమావేశం లో క్లబ్ స్థాపించిన పలువురు సభ్యులను మేయర్ యాదగిరి సునీల్ రావు తన చేతుల మీదుగా శాలువాలతో సత్కరించారు. అనంతరం సర్వ సభ్య సమావేశం లో పలు తీర్మాణాలను ప్రవేశ పెట్టి సభ్యలందరు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సంధర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ.... భగత్ నగర్ చైతన్య యూత్ క్లబ్ ఆదర్శంగా తయారు కావాలన్నారు. యూత్ క్లబ్ ద్వారా నగరంలో పలు సమాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తులు

### ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమా మిడి మండలం మోడల్ స్కూల్ ముల్క నూర్ నందు ఆరవ తరగతి తో బాటు 7,8,9,10 తరగతులకు మిగిలి ఉన్న సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిన ట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ముల్కనూరులో 6 వతరగతి లో 100 సీట్లను 7,8,9,10 తరగతులలో ఖాళీ గా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు ఆన్లైన్ దరఖాస్తులు జనవరి 6వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు, ఇందుకుగాను ఓసీ విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సి ,ఎస్టీ ,బీసీ ,పీ హెచ్ సి, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు 125 రూపాయలు ఆన్లైన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొనవచ్చును. ఏప్రిల్ 13వ తేదీన ప్రవేశ పరీక్ష 6 వ తరగతి ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఉంటుందని, 7,8,9,10 తరగతుల వారికి మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:00 వరకు పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. చిగురుమామిడి మండలంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 6 వ తరగతిలో ప్రవేశము కొరకు అదే విధంగా 7 8 9 10 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కొరకు కూడా ఆన్లైన్లో దరఖాస్తు తప్పనిసరిగా చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆన్ లైన్ సైట్ ను సందర్శించాలని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

## రైతుల ద్రోహి కాంగ్రెస్ పార్టీ..

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..



**మానకొండూర్, ప్రభాతవార్త:** అమలు కానీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ఓట్లు సీట్ల కోసం ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు రైతు భరోసా 15000 అందిస్తామని హామీ ఇచ్చి, 12 వేల ఇస్తామని ప్రకటించడం సరైంది కాదని, ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేకుంటే కాంగ్రెస్ కార్యకర్తలను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ కుండా ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యేడాది పాలనలో రైతు కంట కన్నీరు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్, గంట మైపాల్, మండల నాయకులు పాల్గొన్నారు.

# చెల్పూర్‌కు కీర్తి తెచ్చిన ఆడబిడ్డ

## ఉత్తమ సామాజిక అవార్డు గ్రహీత శీరిష..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సామాజిక ప్రజా ఉద్యమాలలో ఏళ్ల తరబడి పనిచేసి ఉన్నతమైన చదువులు చదివినప్పటికి మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళల కోసం ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ఉత్తమ సామాజిక కార్యకర్తగా, దళిత ఉద్యమాల నేతగా రాష్ట్రానికి సుపరిచితమైన ఆకినపల్లి శీరిష చెల్పూర్‌కు కీర్తి తెచ్చిన ఆడబిడ్డ ఊరు పేరును దశ దిశలా ఇనమడింపజేసారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన ఆకినపల్లి శీరిష సామాజిక కార్యక్రమాలు, సమాజంలో ఉన్న మూడ నమ్మకాలను రూపుమాపుతూ, ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ సామాజిక వర్గాల కోసం దళితుల ఉద్యమ నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు చురుకైన కార్యకర్తగా రాష్ట్ర నలుమూలాల నాడు స్వేరో, మొన్న బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి ఎంతో గానో కృషి చేసారు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల నుండి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీలో అరగేట్రం చేయడంతో ఆయన అడుగుజాడల్లోనే బిఆర్ఎస్ పార్టీలోనే ముందకు సాగారు. ఏ పార్టీలో తన గురువుతో కొనసాగిన ఎస్సి, బిసి, మైనార్టీల అభివృద్దే ద్యేయంగా సామాజిక కార్యక్రమాలు చేపడుతూ బిసిల్లో చైతన్యం తీసుకువచ్చిన ఆకినపల్లి శీరిషను ఆదివారం నాడు హైద్రాబాద్‌లో, సురవరం ప్రతాప్ రెడ్డి భవన్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో



పండుగల సాయన్న 150వ జయంతి సందర్బంగా శీరిషకు ఉత్తమ సామాజిక మహిళ రాష్ట్ర స్థాయి అవార్డును నిర్వాహకులు శాలువ కప్పి ఘనంగా సత్కరించి, అవార్డును అందజేసారు. ఈ సందర్బంగా అవార్డు గ్రహీత ఆకినపల్లి శీరిష మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలలో పేదలు ఉన్నారని, నా ఉద్యమం, నా సేవలు సామాజికంగా వారిలో మార్పు రావడం కోసమే మరింత కృషి చేస్తానని, నాకు ఇచ్చిన ఈ అవార్డు మరింత నాకు బాధ్యతను పెంచిందిన శీరిష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ పితమహుడు ఎమ్మెల్సీ ఫ్రోఫెసర్ కొదండరాంలతో పాటు పలువురు పాల్గొన్నారు. చెల్పూర్ గ్రామానికి చెందిన ఆడబిడ్డ ఆకినపల్లి శీరిషకు ఉత్తమ సామాజిక మహిళ అవార్డు రావడం పట్ల హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, హుజురాబాద్ మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్‌లు అభినందనలు తెలిపారు.




# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని మడలేశ్వర స్వామి ఆలయంలో 11 12, 28, 29 వార్డు కు సంబంధించిన నాయకుల ఆధ్వర్యంలో మూలమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి సమాజసేవలో మరింత ముందుకు వెళ్లాలని రాబోయే రోజుల్లో రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నేటి యువతరానికి జీవన్ రెడ్డి సేవ చేసే విధానం ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, అల్లాల సరిత రమేష్ రావు ,జిల్లా మహిళా యూత్ జనరల్ సెక్రెటరీ వర్షిత రెడ్డి , ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నీలం పెద్దులు, నక్క జీవన్, బొల్లి శేఖర్,గిరిధర్, జంగిలి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘోర రోడ్డు ప్రమాదం,ఒకరి మృతి.. మరోకరికి తీవ్ర గాయాలు

## కసు నమోదు.. పోలీసుల దర్యాప్తు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నిత్యం కూలీ పనులు చేసుకుని పొట్టపూసుకునే నిరుపేద కూలీలు ఉదయం 9గంటల ప్రాంతంలో కూలీ పనులకు వెళ్తుండగా, మృత్యువు రూపంలో ఒవర్ స్పీడ్‌లో వచ్చిన కారు సైకిల్ మోటర్‌ను డీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాలిలోకి పిట్టలులాగా ఎగిసిపడి ఎగిరిపడ్డారు. చావు బ్రతుకుల మద్య ఉన్న ఆ ఇద్దరు కూలీలను వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ స్థానిక మారుతీ నగర్‌లో నివాసం ఉంటున్న గుడికందుల సంపత్ (55) మృతి చెందగా, పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డె రాజయ్య రెండు కాళ్లు విరిగిపోయి తీవ్ర గాయాలతో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ప్రత్యేక్ష సాక్షులు చెప్పిన వివరాలలు ఇలా ఉన్నాయి.. కమలాపూర్ మండలం గుండెడు గ్రామానికి చెందిన గుడికందుల సంపత్, భార్య ముగ్గురు పిల్లలతో జమ్మికుంట మారుతి నగర్‌లో నివసిస్తున్నాడు. కాగా, జమ్మికుంట సమీప గ్రామమైన పెద్దంపల్లి వాసి దొడ్డె రాజయ్యలు కూలీ పనుల నిమిత్తం జమ్మికుంట గాంధీచౌక్ లోని లేబర్ అడ్డా నుండి కాటన్ మిల్లుల సమీపంలో, ఇళ్లు నిర్మాణ పనులకు టివిఎస్ ఎక్సేల్‌పై జమ్మికుంట నుండి హుజురాబాద్ వైపు వెళ్తుండగా ఆదిత్యబార్ ముందు రోడ్డు యూ టర్న్ తీసుకుంటుండగా, హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వస్తున్న స్థానిక సప్తగిరి హస్పిటల్‌కు చెందిన కారు అతివేగంగా వచ్చి డీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరోకరు చావుతో పొరాడుతున్నారు. జరిగిన సంఘటన దృశ్యాలను గుర్తుతెలియని వ్యక్తులు కొంత నిడదిడిని తొలగించి, వేగంతో డీకొట్టిన దృశ్యాలను మాత్రమే సామాజిక మాద్యమంలో చక్కర్లు కొడుతున్నాయి. కారులో ఆసుపత్రికి చెందిన వైద్యులు, వైద్యురాలు ఇరువురు ఉన్నారని, వారే వాహనాన్ని తొలుతున్నారని, అక్కడ ఉన్న కొంత మంది చెబుతుండగా, ఆసుపత్రి వర్గాలు మాత్రం కారులో వైద్యులు, వైద్యురాలు లేరని డ్రైవర్ మాత్రమే తొలుతున్నారని తేగేసి చెబుతున్నారు. జరిగిన సంఘటనపై దొడ్డె రాజయ్య బంధువు మారెపెల్లి రాజేష్ ఫిర్యాదు చేయగా, మృతి చెందిన సంపత్ భార్య నుండి మరో ఫిర్యాదు పోలీస్ స్టేషన్‌కు అందినట్లు పోలీసులు తెలిపారు. జరిగిన ప్రమాద సంఘటనలో డ్రైవర్ కారు నడిపిన డాక్టర్‌లు కారు నడిపిన పేదోళ్ల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. జరిగిన సంఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపి, పోలీసులు మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేకూర్చాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జరిగిన సంఘటనపై బాదితుల నుండి వచ్చిన ఫిర్యదు మేరకు కేసు నమోదు చేసి సమగ్ర న్యాయ విచారణ చేస్తున్నామని జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి తెలిపారు. ఈ ప్రమాదంపై డ్రైవింగ్ ఎవరు చేసరాన్నదే నిజానిజాలు బయటకు రావాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.







# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , జీవన్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు




# కాంగ్రెస్‌లో పదవుల పండుగ

## కష్టించిన వారే అందలం ఎక్కారు.. ఒడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గం వరకు ఎప్పుడెప్పుడ అని ఎదురుచూస్తున్న, పార్టీ పదవులు ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సిఫారసుల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డిలు నాలుగు మండలాల పట్టణ, మండల అధ్యక్ష పదవులకు అభ్యర్థులను ప్రకటించడంతో సంక్రాంతికి పండుగకు వారం రోజుల ముందే కాంగ్రెస్ పార్టీలో పదవుల పండుగ జాతర అంబరాన్నంటింది. ఆదివారం నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తూ, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవులు దక్కిన హుజురాబాద్, జమ్మికుంట, పట్టణంతో పాటు మండలం, వీణవంక మండలాల పార్టీ అధ్యక్షులను ప్రకటించారు. హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మేకల తిరుపతి మండల అధ్యక్షుడిగా కొల్లూరి కిరణ్‌కుమార్, జమ్మికుంట పట్టణ అధ్యక్షునిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, మండల అధ్యక్షుడిగా వీరమనేని పర్శురామారావు, వీణవంక మండల పార్టీ అధ్యక్షునిగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ పెద్ది కుమార్‌లను నియామకం చేసారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను, నాయకులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నామని, రేపు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని కార్యకర్తలను కాపాడుకుంటామని ఎవరు అదైర్యపడవద్దని, పదవులు రాని వారు నిరాశ పడవద్దని ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన మాట తప్పకుండా, మడమ తిప్పకుండా, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను నిక్కచ్చితంగా అమలు చేస్తుందని ప్రణవ్ కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమానలు, గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని తమ పార్టీ నేతలకు, కార్యకర్తలకు ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార ఈట అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ప్రణవ్ బాబు ముందస్తు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి సీనియర్ సభ్యులు, సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, సాహెబ్ హుస్సేన్, సొల్లు బాబు, శ్రీనివాస్‌లతో పాటు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్‌టిపిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- హెచ్ఆర్ డైరెక్టర్‌కు రామగుండం ఎమ్మెల్యే వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్‌టిపిసి రామగుండంలో పని చేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని ఎన్‌టిపిసి కార్యాలయంలో హెచ్ఆర్ డైరెక్టర్ జాట్లికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ ఎన్‌టిపిసి ఏరియా అధ్యక్షులు ఆసిఫ్ పాషాతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఫిట్నెస్ ఉన్న కార్మికులను 65సంవత్సరాల వరకు పనుల్లో కొనసాగించాలని, కార్మికులకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సదుపాయం కల్పించాలని ఈ వినతి ద్వారా కోరారు. అదేవిధంగా కార్మికుల పిల్లలకు కార్పొరేట్ తరహాలో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉచితంగా నిర్వహించాలని, కార్మికుల పిల్లలు, స్థానిక యువకులు, క్రీడాకారుల కోసం అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో కొత్త స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. టిజి ట్రాన్స్‌కోకు



సంబంధించి హైటెన్షన్ టవర్ లైన్లను పూర్తిగా తొలగించాలని, రాజీవ్ రహదారి రెండు వైపులా మిగిలి ఉన్న సర్వీస్ రోడ్డులను తహశీల్దార్ కార్యాలయం వరకు పొడగించి, పూర్తి చేయాలని కోరారు.

# సింగరేణి 33వ డివిజన్‌ను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి

**- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

**- సింగరేణి సిఅండ్ఎండి పేషిలో వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతం అయిన రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌ను సింగరేణి యాజమాన్యం దత్తత తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.బలరాం పేషిలో ఆయన ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ వినతిలో పలు సమస్యలపై సిఅండ్ఎండికి విన్నవించారు. ఓసిపి 5 ప్రభావిత ప్రాంతం 33వ డివిజన్‌ను సింగరేణి వెంటనే దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని, ఓపెన్ కాస్ట్ అనుబంధంగా ఓబిలో స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యం వేం హిందూ శ్మశాన వాటికలో ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తూ ఈ వినతి ద్వారా సిఅండ్ఎండికి విజ్ఞప్తి చేశారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



అఖిల గాండ్ల తిలకుల సంఘం రామగుండం నియోజక వర్గంకు సంబంధించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను కుల సంఘం నాయకులు జక్కం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల గాండ్ల తిలకుల సంఘం రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు బొల్లం ఉమా శంకర్ మాట్లాడుతూ గాండ్ల కుల సంఘ భవనంను అందరి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని కోరారు. సీనియర్ నాయకుడు జక్కం మారుతి మాట్లాడుతూ సంఘం భవనానికి విద్యుత్ కనెక్షన్ కోసం అయిన ఖర్చులు చెల్లించి విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జక్కం మారుతి, లెక్కల శేఖరయ్య, పిల్లల మర్రి శ్రీధర్, పోతునూరి శ్రీధర్, చంద్ర శ్రీనివాస్, నులిగొండ రాధాకృష్ణ, అనిశెట్టి శ్రీనివాస్, రాసబత్తుల నర్సయ్య, లెక్కల రమేష్ తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ శతాబ్ది ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌టిపిసిలోని లక్ష్మీనర్సింహ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్‌వి రావు చేతుల మీదుగా గోదావరిఖనికి చెందిన పేద మహిళ కొండ్ర సునీతకు, శారద నగర్‌లోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో మహిళలందరికీ అందుబాటులో ఉండే విధంగా కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శతాబ్ది అధ్యక్షులు సిహెచ్.కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, కోశాధికారి ఉల్లాల సురేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మహేందర్ గౌడ్, ముకుంద రెడ్డి, భరత్ గౌడ్, అమరేశ్వర్ రావు తదితరులున్నారు.

## అంబేద్కర్ నూతన సంఘం కార్యవర్గం ఎన్నిక

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



అంబేద్కర్ సంఘం ఎన్నికలు ఆదివారం పట్టణంలో సంఘ పెద్దలు, యువకులు ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులుగా ఆరెపల్లి రాహుల్ , ఉపాధ్యక్షులు గా న్యాతరి కాలిచరణ్, కల్వల రాజు, ఆరెపల్లి రాకేష్ ప్రధాన కార్యదర్శులు గా వెంకటేష్, చిలుముల ప్రదీప్ కుమార్, కల్వల సతీష్ సంయుక్త కార్యదర్శులు గా తాండ్ర ప్రశాంత్ , ఆరెపల్లి కిషోర్, మామిడిపల్లి తిరుపతి , కోశాధికారి గస్ న్యాతరి మోహన్ , చిలుముల ప్రణయ్ ప్రచార కార్యదర్శులు గా న్యాతరి ఉదయ్ , ఆరెపల్లి ప్రశాంత్ , కార్యవర్గ సభ్యులు గా సలిగంటి శివ కుమార్ ,చీటికల పరమేష్ ,కాంపల్లి శ్రీనివాస్ ,కొండ్ర వినయ్ , మచ్చ దిలీప్ ,తదితరుల ను ఎన్నుకున్నారు.

### 5కె నడక పోటీల్లో కాలనీ

## మహిళకు కాంస్య పతకం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 5 కిలోమీటర్ల నడక పోటీలో మహిళా విభాగం నుంచి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కాంటేవార రాధా తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. ఐదు సంవత్సరాల నుంచి అథ్లెటిక్‌గా రాణిస్తున్న రాధా మాట్లాడుతూ తన భర్త సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఉద్యోగి కాంటివాడ బుగ్గాజి ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్నానని, తనను ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. ప్రభుకుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గజ్జెల్లి పురుషోత్తం, కళ్లెం మహేందర్ రెడ్డిలు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త

## చైనా మాంజ విక్రయించిన, వినియోగించిన చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



చైనా మాంజ విక్రయించిన, వినియోగించిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు గోదావరిఖని లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్, మార్కండేయ కాలనీతోపాటు పలు ఏరియాల్లోని షాపుల్లో చైనా మాంజ అమ్మకాలపై ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా గాలి పటాలు ఎగరవేయడం కోసం ఎవరూ కూడా చైనా మాంజను ఉపయోగించవద్దని తెలిపారు. మాంజ అమ్మిన, నిల్వ ఉన్నా,మాంజతో గాలి పటాలు ఎగురవేసిన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మాంజ వలన గాలి పటం ఎగురవేసేటప్పుడు ఆ మాంజ ఎవరికైనా తగిలి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, ఎవరూ కూడా చైనా మాంజను ఉపయోగించరాదని తెలిపారు.

## ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ జన్మదినం సందర్భంగా గున్నాల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వర దేవస్థానంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించేలా దీవించాలని వేడుకున్నారు. ఆదివారం గోదావరిఖనిలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో పిల్లలకు బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ పేద విద్యార్థులకు చదువులు అందించి, వేలాది మందిని ఉన్నత స్థానంలో ఉంచారని కొనియాడారు. ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి ప్రజా సేవ చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని, ఇలాంటి విద్యావంతులను ఎన్నుకునే బాధ్యత విద్యావంతులందరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీ, గడ్డం మధు, హరీష్, మెండ లింగయ్య యాదవ్, జబ్బార్, రాకేష్, రమేష్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులున్నారు.

## ఎస్సీ మాదిగ సంఘం అధ్యక్షునిగా మాట్ల కుమార్

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో ఎస్సీ మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఎస్సీ మాదిగ కుల సంఘం అధ్యక్షునిగా మాట్ల కుమార్ , ఉపాధ్యక్షుడిగా మాజీ ఉపసర్పంచ్ రాచర్ల రాజేశం, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల ఓదెలు కోశాధికారిగా కొండ్ర లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా మాట్ల రాములు, మాట్ల రాజేశం, రాచర్ల సారయ్య, గజ్జెల్ల మదనయ్య, రాచర్ల సారయ్య, రాచర్ల రమేష్ ,కొండ్ర స్వామి, కొండ్ర పెద్ద రాజేశం, గడ్డం మధునయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్ల కుమార్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యంగా సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని వారన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు

# దేశానికే రోల్ మోడల్ తెలంగాణ

*గంగాధర.. ప్రభాత వార్త*

గంగాధరమండలం మధురనగర్ చౌరస్తా లో ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కండ్లలో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని ఆర్థికగా దివాలా తీయించారు.



బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ముంచిన రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అంద జేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలో నిప్పులు పోసు కుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి,చొప్పదండి యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒడ్నాల యగ్నేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య , బుర్గు గంగన్న, రోమాల రమేష్, కొల్లిపాక స్వామి,పడ్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, బట్టు లక్ష్మీనారాయణ,కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, మేర్గ కొండయ్య, అట్లా శేఖర్ రెడ్డి, పడతపల్లి కిషన్, బైరి సంపత్ , రుద్ర మల్లేశం, చందు, కరుణాకర్ ,మధు, సతీష్ , మంత్రిలత, కొల ప్రభాకర్, ,వేముల అంజి, మంత్రి మహేందర్ ,కుమార్,నవిన్, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అక్రమ అరెస్టులు

*గంగాధర.. ప్రభాత వార్త*

గంగాధర మండలం కేంద్రం లోని బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు మరియు కార్యకర్తలుకలిసి ప్రజలకు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా కాలం గడుపు తున్న కాంగ్రెస్ నాయకులు పోలీస్ ప్రహర లో పాలాభిషేకలు ఎందుకు నువ్వు చెప్పిన 420 హామీలు ఎగొట్టినందుకు పాలభిషేకల మార్పు అంటే మాయలో ప్రజలు నమ్మి ఓటు వేసి మోసపోయినదు కా బోనస్ బోగస్ అయిందుక రుణమాఫీ పూర్తి స్థాయి లో చేయనందుక 2500 ఇవ్వనందుకా 15000 నుండి 12000 రైతు భరోసా తగ్గించి ఇచ్చేనందుకు మార్పు అంటే పేర్లు మార్చుడు గేట్ మార్చ్ డు బి ఆర్ ఎస్ కట్టిన బిల్డింగ్ లు ఫ్లై ఓవార్ ల కు కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేయడమేనా ఉద్యోగల కొసం తీళిళీ పార్టీ పరీక్ష పెడితే వారికి నియామక పత్రాలు ఇవ్వడం మార్ప కలర్ మర్చి మూడు రంగుల కలర్



వేయడమా మార్పు కల్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఎగ్గొట్టాడమ మార్పు స్కూటీ లు గురుకుల పిల్లలకు వసతులు లేకుండా చేయడమా పింఛన్ పెంచకుండా వున్నందుకా నీరు ఇవ్వకుండా నారు మాడులు ఎండగొట్టినందుకా అబద్ధాలు చెప్పినానుధుక పాలాభిషేకలు ఆలోచన చేయండి మహిళలు రైతులు ను నిండా ముంచినందుక ప్రజలు కాంగ్రెస్ ప్రజపాలన అంటే పచ్చి మోసము అని ప్రజలును మోసం తో అందాలం ఎక్కి తెలంగాణ ను నాశనం చేస్తున్నావ్.

## అనారోగ్యంతో తాళ్లపల్లి రాజమల్లు మృతి

*చొప్పదండి ప్రభాతవార్త*



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ పుస్తక, సినీ పాటల రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ తండ్రి తాళ్లపల్లి రాజమల్లు అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు ఈయనకు ముగ్గురు కొడుకులు ఒక కూతురు పెద్ద కొడుకు తాళ్లపల్లి భూమయ్య రెండవ కుమారుడు తాళ్లపల్లి కనకయ్య ఓంకార్ టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు మృతుడు రాజమల్లు గత కొద్ది కాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఉన్నాడు ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించగా ఆదివారం ఉదయం గుండెపోటు రావడంతో మర ణించినట్లు వైద్యులు పేర్కొన్నారు ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజాంపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నిర్మల గంగయ్య గౌడ్ మాజీ పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ జిల్లా నాయ కులు గుర్రం రమేష్ గౌడ్ గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

*రామడుగు ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ మేరకు వెలిచాల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సిసి రోడ్డులో ప్రారంభించి మాట్లాడారు గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కల్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ , బొమ్మరవేణి తిరుపతి సింగిల్ విండో చైర్మన్ మురళీ కృష్ణ రెడ్డి మాజీ ఎంపీపీ నర్సింగరావు మాజీ సర్పంచులు కాడ శంకర్ కోల రమేష్, ఏఎంసి వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి , పంజాల శ్రీనివాస్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్లు బాబు, శేఖర్, కుంబల రాజేశం, ఎల్లమ్మల కృష్ణ , మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## గురుకుల నూతన కమిటీ నియామకం

*చొప్పదండి ప్రభాతవార్త*



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నుకున్నారు శేఖర్ చైర్మన్గా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా పాముల రమణ బి రాజేష్ సంబోజి సునీల్ కోశాధికారిగా లంక అజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి దేవేందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిర్ర తిరుపతి కార్యదర్శిగా లిఖిత సభ్యులుగా మీ స్వాతి భూమయ్య కే అనిల్ ఎం రాజు తదితరులు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు ఈసమావేశం ప్రిన్సిపల్ స్వాతి అధ్యక్షతన నిర్వహించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు

## హామీలు నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల కొండగట్టు పాదయాత్ర




*మల్యాల, ప్రభాతవార్త*

ఎన్నికలకు ముందు పిసిసి హోదాలో వరంగల్లో జరిగిన సభలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర శిశు ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడంలేదని పేర్కొంటూ, ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని కరీంనగర్ పెద్దపల్లి సిరిసిల్ల జగిత్యాల జిల్లాలకు చెందిన సమగ్ర శిశు ఉద్యోగులు ఆదివారం పెద్ద సంఖ్యలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయానికి పాదయాత్ర నిర్వహించారు, ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ తమ సమస్యలు మాత్రం పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా ఆంజనేయస్వామి దయవల్ల ప్రభుత్వం తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వారు ఈ సందర్భంగా శ్రీ స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించారు,

## మండలరెడ్డి సంఘం అధ్యక్షులుగా రాంరెడ్డి

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండల రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు, ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులుగా బద్దం రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నేరెల్ల నరసింహారెడ్డి, మిరియాల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి, సంయుక్త కార్యదర్శిగా గడ్డం నరసింహారెడ్డి, కోశాధికారిగా ్నస త మోహన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా నేరెళ్ల భూమరెడ్డి, దొంగ ఆనందరెడ్డి సలహాదారులుగా ముత్యాల రామ్ లింగారెడ్డి, ముదిగంటి రాజిరెడ్డి, ముత్యాల నరసింహారెడ్డి ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు నేరెళ్ల భూమరెడ్డి తెలిపారు

# దైనందిన జీవనంలో క్రీడలు తప్పనిసరి

**- కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి**

**- అట్టహాసంగా మెగా క్రికెట్ టోర్నమెంట్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

దైనందిన జీవనంలో ప్రతీ ఒక్కరికి క్రీడలు తప్పనిసరి అవసరమని కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. క్రీడలు శరీరక దారుఢ్యం ఎదుగుదలకు, మానసికోల్లాసానికి ఎంతగానో దోహద పడుతాయని ఆయన అన్నారు. కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో రాయల్ ఛాలెంజర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సే నో టూ డ్రగ్స్ నినాదంతో ఆదివారం మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు మార్గంలో పయనించకుండా, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా వారి దృష్టిని మరల్చేందుకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం పట్ల రాయల్ ఛాలెంజర్స్ క్లబ్‌ను అభినందించారు. యువత సన్మార్గంలో నడిచి, మంచి దేశ పౌరులుగా ఎదగాలని, క్రీడల్లో కూడా ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, నచ్చిన క్రీడల్లో నైపుణ్యం సాధించి మంచి క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ నాయక్, కొమ్ము దేవరాజు, నగేష్ గౌడ్, శ్రీకాంత్, క్లబ్ సభ్యులు షఫీ, మహేందర్, సంపత్, సాయి, శేషు తదితరులున్నారు.



## వైభవంగా మన్యుసూక్త సహిత శతరుద్రాభిషేకం

**- పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని భీమేశ్వర ఆలయంలో శ్రీ మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం, హవనం కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టగా, పూజల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలందరినీ చల్లంగా చూడాలని ఈ సందర్భంగా స్వామివారిని ఆయన వేడుకున్నారు. అనంతరం వేములవాడ బ్రహ్మణ భాగ్యనగర సమితి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## మల్యాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

చందుర్తి,జనవరి 5: ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, డిసెంబర్ 16వ తేదీ నుండి 13 వరకు కుంకుమ పూజ విష్ణు నామ పారాయణం నిర్వహించనున్నారు. ఆదివారం 21వ రోజున శ్రీ గోదాదేవి అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు కందాళై వెంకటరమణ చార్యుల ఆధ్వర్యంలో ప్రతిరోజు వేకువజామున తిరుప్పావై ప్రవచనాలను వినిపిస్తున్నారు, ధనుర్మాస ఉత్సవాల భాగంగా ప్రతిరోజు వేకువ జామునే భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు చేస్తున్నారు, మహిళలు మంగళహారతులతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, ఈనెల13వ తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గోదా రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. కళ్యాణానికి మండల చుట్టూ పక్కల గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ లకు సన్మానం

చందుర్తి జనవరి 5 ప్రభాతవార్త :



రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియామకమైన చందుర్తి మండల కేంద్రానికి చెందిన నాగుల శంకర్ గౌడ్, మర్రి కృష్ణను చందుర్తి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం చందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక దేవరాజం,ఆడెపు అంజయ్య, నల్ల లక్ష్మణ్, సుంకి జలంధర్, చిలుక రాంప్రసాద్, చిలుక శ్రీనివాసు, అడ్డగట్ల శంకర్, నడిగడ్డ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్‌ను ధ్వంసం చేసిన దుండగులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం అజ్మీర తండా గ్రామంలో ప్లాంటేషన్‌ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. అజ్మీర తండా గ్రామంలో గతంలో ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ చేపట్టారు. ఇందులో భాగంగా నీలగిరి మొక్కలు నాటారు. అయితే అవి చెట్లుగా పెరిగాయి. ఈ మేరకు శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నీలగిరి చెట్లను నరికివేసి ప్లాంటేషన్‌ను ధ్వంసం చేశారు.

## గంజాయి పట్టివేత

సారంగాపూర్ ప్రభాత వార్త :

అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని పోలీసులు మండలం లో ఆదివారం స్వాధీనం చేసుకున్నారు మండలంలో నీ రేచపల్లి గ్రామం నుంచి జగిత్యాలకు తరలిస్తున్న జిన్న రాజేశం అలియాస్ సిద్దు అను వ్యక్తిని గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం ప్రకారం రేచపల్లి శ్రీ రోడ్డు వద్ద పట్టుకొని అతడి నుండి సుమారు 1050 గ్రాముల ఎండు గంజాయిని, మోటార్ సైకిల్ ను , ఒక మొబైల్ స్వాధీనం చేసుకొన్నారు . సిద్దు అనే వ్యక్తి గతంలో సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనంలో ఉంచిన గంజాయి దొంగతనం కేసులో అరెస్టు అయి రిమాండ్ వెళ్ళకు వెళ్లి, వచ్చాడు ఆ తర్వాత జైలు నుంచి బయటకు వచ్చి ముంబై కి వెళ్లి తన గంజాయి అలవాట్లు మానుకోకుండా అక్కడ ముంబై బోరివెల్లి ఏరియా లో నివాసం ఉంటూ కూలి పనులు చేస్తూ గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర గంజాయిని కొని కొంత తాగి మరికొంత ఎక్కువ రేటుకు ఇతరులకు అమ్ముకునేవాడు ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం తన స్వగ్రామైన రేచపల్లికి వస్తున్నప్పుడు ముంబైలో గుర్తులను వ్యక్తుల వద్ద 1200 గ్రాముల గంజాయిని కొని రేచపల్లి కి తీసుకువచ్చి అందులో నుంచి కొంత తాగి మిగతాది జగిత్యాల చుట్టుపక్కల గ్రామాల్లో అమ్మడానికి తీసుకెళ్తుండగా పోలీసు వారు అతన్ని నమ్మదగిన సమాచారంతో పట్టుకొన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మండల ఎస్సై దత్తాద్రి తెలిపారు

# వేములవాడ వార్త

## 12, 13న ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

వేములవాడ, ప్రభాతవార్త.



స్వామివివేక నంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం కోసం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో ఈ నెల 12, 13న రెండు రోజుల పాటు యువకులకు ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సంగ స్వామి యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టోర్నమెంట్‌లో మొదటి విజేత జట్టుకు 15వేల రూపాయలు, రెండవ విజేత జట్టుకు 10వేల రూపాయలు, మూడవ విజేత జట్టుకు 6వేల రూపాయలు, 4వ స్థానంలో నిలిచే జట్టుకు 4వేల రూపాయల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పాల్గొన దలచిన వారు సంగ స్వామి యాదవ్ సెల్ 9133653345, శ్రీనివాస్ 90106104435, ప్రశాంత్ 7989086749లను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో గుండా గోవిందం రెడ్డి, బూర సదానందం, విక్కుర్తి లక్ష్మీనారాయణ, వనపర్తి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి కిరణ్, స్తంభంపల్లి తిరుపతి, చందనం శ్రీనివాస్, సంతోష్, జగన్, మహేందర్, వాలీబాల్ క్రీడాకారులు వెళ్ల ప్రకాష్, పొన్నాల శ్రీనివాస్, రేగుల రాజు తదితరులున్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ ఈ.శ్రీధర్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. కమిషనర్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేసిన అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ ఈ.శ్రీధర్ దంపతులకు ఈఓ కె.వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈవో జి.శ్రావణ్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, వెంకట ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ రాజేందర్, శ్రీకాంతాచారి, సింహాచారి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబ సభ్యులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం పరామర్శించారు. మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సింగరేణి రిటైర్డు కార్మికుడు దుండే రాజేశం గుండె పోటుతో ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్త పరిచారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా మైదంబండ యూత్ కాంగ్రెస్ నాయకుడు బియ్యాని రాజబాబు తండ్రి బియ్యాని ఎల్లం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా బియ్యాని ఎల్లం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షులు గోవిందుల పద్మ ఆనంద్, బిసి సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, నాయకులు బియ్యాని శివ కుమార్, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు, చెలుకల జితేందర్, వేల్పూరి సంపత్ రావు తదితరులున్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కమాన్పూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు కోలేటి మారుతి ని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం పరామర్శించారు. మారుతి తల్లి సుశీలమ్మ ఇటీవల అనారోగ్యంతోమృతి చెందింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఐ.టి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం మారుతితో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త కోలేటి నాగభూషణం ను,అంజన్న, వేణు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అంతకు ముందు స్వర్గీయ సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త:



మండల యువజన కాంగ్రెస్ నాయకుడు మట్ట రాజ్ కుమార్ జన్మదిన వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీపాద భవన్ లో ఏర్పాటుచేసిన రాజ్ కుమార్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో మరింత క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీలో ఉన్నత పదవులు అలంకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయలని సూచిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవాలయాలలో పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్ పొగళ్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీజగిత్యాల జిల్లా సెక్రెటరీ పుప్పాల రాజశేఖర్ ఉప సర్పంచ్ నరేష్ సునీత మెడపట్ల శేఖర్,తోట సతీష్, ప్రశాంత్,రాము, గంగారెడ్డి, రాజు, చంద్రయ్య తదితరులు స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

## మేజర్ గ్రామపంచాయతీ చేయండి

రామగిరి ప్రభాతవార్త:



కమాన్పూర్ గ్రామ పంచాయతీ స్వరూపాన్ని మార్చకుండా మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఇది గ్రామ ప్రజల ఆకాంక్ష అనీ తెలియజేస్తూ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ఆదివారం కమాన్ పూర్ మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజల తరుపున వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంయుక్తంగా వినతి పత్రం అందజేశారు.ఈ వినతి పత్రంతో పాటు సుమారు 350 మంది సంతకాల సేకరణతో మంత్రి శ్రీధర్ బాబు కి వినతి పత్రాన్ని అందజేశారు. చిన్న గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడు తున్నాయని,కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి ఇప్పటికే సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణాన్ని కుదించడం జరిగిందన్నారు. మళ్ళీ మరోమారు కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె లతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లిన సందర్భంలో, కమాన్ పూర్ గ్రామపంచాయతీకి ఆనుకోని ఉన్న కిష్టంపల్లె ని గ్రామపంచాయతీ చేయడం వలన అనేక రకాల ఇబ్బందులు తలెత్తుతాయని శ్రీధర్ బాబుకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కుక్క చంద్రమోళి, మచ్చగిరి రాము, జంగపల్లి శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, జంగపెల్లి అజయ్, పోతుల కుమార్ తదితరులున్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ తరగతులను పరిశీలించిన అధికారులు

మంథనిరూరల్ ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మంథని లో జరుగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ తరగతులను ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాసరావు పరిశీలించారు. చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ టెన్త్ ఇంటర్ మంచి అవకాశమని వినియోగించుకొని ఉన్నత చదువులు జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. సెలవు రోజులలో జరుగుతున్న తరగతులను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు. తరగతులకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొంతుల కుమార్, పోచయ్య,కేశవులు,విజయ కుమార్, పాల్గొన్నారు.




## నేడు మంత్రిచే పట్టణాభివృద్ధి పనులకు శ్రీకారం

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు నేడు సోమవారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి తెలిపారు.. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) ద్వార మంజూరైన నిదులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నారు. దీనిలో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలో రూ.8.14కోట్లతో సమీకృత వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా శ్రీరాంనగర్ వద్ద రూ.6.71కోట్లతో శ్రీరాంనగర్ నుండి మాతాశిశు ఆసుపత్రి వరకు పోచమ్మవాడ ఎక్స్ నుండి ఆర్టీసీ డిపోవరకు హాస్పిటర్ కాటారం రోడ్డు నుండి గీట్ల రమణారెడ్డి, పోచమ్మవాడ, మార్కెట్ యార్డు,గంగాపురి ఎక్స్‌రోడ్డు, శ్రీరాంనగర్ లో ఐమాస్ లైట్లుకు శంకుస్తాపన చేయనున్నారు. అదేవిధంగా పాత సాంఘీకంక్షేమ వసతీగృహంలో రూ. 9.20కోట్లతో నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆమె తెలిపారు. వివిధ వార్డుల్లో సైడ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం, నూతన మున్సిపల్ భవన నిర్మాణం,డంపింగ్ యార్డులో సెగ్రిగేషన్ షెడ్, డిఆర్‌సిసి కంపోస్టు షెడ్, ఆఫీస్‌రూం, సెక్యూరేటి గది, టాయిలెట్స్ బ్రిడ్జి మరియు ఆర్చిల నిర్మాణాలకు మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం చుట్టనున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## రాష్ట్ర మంత్రిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్ర బ్యాడ్మంటన్ అసోషియేషన్ అద్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా మంథనికి వచ్చిన సందర్భంగా మంథని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం చేశారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోషియేషన్ అద్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికకావటం ఎంతో సంతోషకరమన్నారు. తమ నాయకుని హయంలో రాష్ట్రంలో బ్యాడ్మింటన్ క్రీడను మరింత అభివృద్ధి చెస్తారనిఆయన అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గుండా రాజు, లైశెట్టి రాజు, గోటికార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్ నేర ప్రవర్తనమార్చుకోకపోతే పిడి యాక్ట్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ నేర ప్రవర్తన మార్చుకోకపోతే పీడీ యాక్ట్ పెట్టడానికి వెనుకాడ బోమని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించి ఎస్సై రమేష్ మాట్లాడుతూ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం యొక్క స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు అలాగే ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు మరియు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకోవడం జరుగుతుందని బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడితే జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని ప్రతి ఒక్కరు సత్పవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు

## బాల్య మిత్రుని చికిత్సకు అండగా....

*గొల్లపల్లి, ప్రభాతవార్త :*

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాల్య మిత్రునికి ఆర్థిక సహకారం అందిస్తూ అండగా నిలుస్తున్నారు గొల్లపల్లి లో పదవ తరగతి విద్యనభ్యసించిన స్నేహితులు, గ్రామస్తులు, ఇతరులు. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన మారుపాక లింగబాబు గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు గాయాలవ్వడంతో రక్తం గడ్డకట్టుకుపోయి హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు చికిత్స కోసం చాలా డబ్బులు ఖర్చు అవుతాయని తెలిపారు. ఆర్థికంగా వెనకబడి ఉన్న వారికి ఆర్థిక సహకారం అందించాలని మిత్రులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.స్పందించిన 200708 పదవతరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు 75 వేల రూపాయలు జమ చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోటి స్నేహితునికి ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు.డిగ్రీ క్లాస్మేట్స్ పదిహేను వేలు,గొల్లపల్లి రెడ్డి సంఘం పదివేలు,తుంగూర్ గ్రామానికి చెందిన ఒగుల అజయ్ శ్రీకృష్ణ ఫౌండేషన్ పది వేలు, ఇంటర్ క్లాస్మేట్స్ తొమ్మిది వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు అలాగే ఇంకా తోటి మిత్రులు, గ్రామస్తులు, ఇతరులు డబ్బులు పంపిస్తూ చికిత్స కోసం ఆర్థిక సహకారం అందిస్తున్నారు ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహకారం అందించి మానవత్వాన్ని చాటాలని తమకు తోచినంత 8142630027 జీ/ఫోన్ పే,017110100113408/గీతీఐ0801712 చేసి ఆర్థిక సహాయం అందించి తోడ్పడాలని సామాజిక సేవకులు అంకం సతీష్ అన్నారు.గాదె మధు,ఇందూరి నిరంజన్, కట్ట రవి, బక్కశెట్టి రవి, ఎదులాపురం హరీష్,మండలం శ్రీను ఇతర పదవ తరగతి స్నేహితులు అందజేశారు



## కుంగ్‌ఫూ నేర్చుకోవడంతో ఆత్మస్థైర్యంతో పాటు ఆరోగ్యం మెరుగవుతుంది.

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

*ధర్మపురి ప్రభాతవార్త*

కుంగ్‌ఫూ నేర్చుకోవడం ద్వారా ఆత్మస్థైర్యంతో పాటు ఆరోగ్యం మెరుగవుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఆదివారం డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొంది, ప్రతిభ కనబరిచిన 150 మంది విద్యార్థిని విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ కుమార్ సదరు విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు,ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా బాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధితో పాటు క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ అకాడమీ ఫౌండర్ రాజమల్లు,ప్రెసిడెంట్ రాజేందర్,జనరల్ సెక్రెటరీ కస్తూరి ప్రవీణ్,ఆర్గనైజర్ చంద్రయ్య,లింగంపల్లి రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల లక్ష్మణ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

*గొల్లపల్లి , ప్రభాతవార్త:*

మండలంలోని చిలువకోడూరు ఎక్స్ రోడ్ వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప వెంకన్న, రేవెల్ల స్వామి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకులు రేవెల్ల స్వామి గడప వెంకన్న, రమేష్, తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు



## సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా..

## ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి.

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త*

సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి,శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్లను,డైరీలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పురుష వృద్ధులకు ఆంధ్రప్రదేశ్ వలె తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో 50 శాతం రాయితీని తెలంగాణ ప్రభుత్వం కల్పించాలని,సీనియర్ సిటీజేన్స్ కు ప్రత్యేకంగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయాలని,తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టంలో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించడానికి ,రైలు ఛార్జీల్లో సీనియర్ సిటీజేన్స్ కు అపి వేసిన రాయితీని పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని,హైదరాబాద్ లో,అన్ని జిల్లా,డివిజన్ కేంద్రాల్లో సీనియర్ సిటీజేన్స్ కార్యక్రమాల నిర్వహణ కోసం భవనాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి,ప్రభుత్వ నిధుల తో నిర్మించాలని,వృద్ధులకు అన్ని ప్రభుత్వ,ప్రభుత్వ సహాయం పొందుతున్న ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్సలు అందించాలని,వృద్ధాశ్రమాలు లేని జిల్లాల్లో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం సాయం చేయాలని ఎమ్మెల్సీ కి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,నారాయణ,యాకూబ్ హుస్సేన్,ఎం.డి.జాఫర్, బొబ్బిలి కరుణ,తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవాలయాలలో పూజలు

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్ పొగళ్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీజగిత్యాల జిల్లా సెక్రెటరీ పుప్పాల రాజశేఖర్ ఉప సర్పంచ్ నరేష్ సునీత మెడపట్ల శేఖర్,తోట సతీష్, ప్రశాంత్,రాము, గంగారెడ్డి, రాజు, చంద్రయ్య తదితరులు స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు

## చిత్తు బొత్తు పైసల ఆట స్థావరాలపై ఎస్ ఐ సతీష్ మెరుపు దాడి

*గొల్లపల్లి ప్రభాతవార్త. :*

గొల్లపల్లి మండలంలోని అబ్బాపురు గ్రామ శివారులో చిత్తుబొత్తు పైసల ఆట స్థావరాలపై ఎస్సై చిర సతీష్ ఆధ్వర్యంలో రెక్కీ నిర్వహించి మెరుపు దాడులు చేశారు. అబ్బాపూర్ శివారులో చిత్తుబొత్తు పైసల ఆట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు ఎస్సై చిర సతీష్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ సిబ్బందితో కలిసి రెక్కీ నిర్వహించగా చిత్తు బొత్తు ఆడుతున్న ఆట స్థావరాలపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులలో వారి వద్ద నుండి 70 వేల రూపాయల నగదు స్వాధీన పరుచుకొని ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఇంకొంతమంది పరారీలో ఉన్నారని గొల్లపల్లి ఎస్సై చిర సతీష్ తెలిపారు. కానిస్టేబుల్స్ వేణు, వినోద్,తిరుపతి, రమేష్, కమలాకర్, అఫ్రోజ్ లు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు నమోదు చేసుకోవాలి

*గొల్లపల్లి ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుంకరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో 100 సీట్లు 7, 8 ,9 ,10 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు ఈ నెల ఆరవ తేదీ నుండి 28 ఫిబ్రవరి వరకు దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని అందుకుగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, పిహెచ్సీ మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు, ఓసి విద్యార్థులు 200 రూపాయలు ఆన్లైన్ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరాలకు తెలంగాణమోడల్ స్కూల్ వెబ్సైట్లో సంప్రదించాలన్నారు

## కోడి పందేల స్థావరాల పై పోలీసుల మెరుపు దాడులు


### అసాంఘిక కార్యకలాపాల పై నిరంతర నిఘా

*ఎండపల్లి ప్రభాతవార్త*

మండలంలో అసాంఘిక కార్యకలాపాల పై నిరంతర నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఉమాసాగర్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని గుల్లకోట గ్రామ శివారు ప్రాంతంలో చట్ట విరుద్ధంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఉమా సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనలో ,4570 రూపాయల నగదు తో పాటు 8 మందిని అదుపు లోకి తీసుకున్నామని, 3 కోడి పుంజులు ,8 కోడి కత్తులు 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. చట్ట విరుద్ధంగా, బెట్టింగ్ లు ,పేకాట, కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని,ఎస్సై ఉమా సాగర్ ,అంతర్జాల సమూహ వేదికగా హెచ్చరించారు

## భీమ్రాజు పల్లి లో బాలుడి అదృశ్యం

*గొల్లపల్లి ప్రభాతవార్త :*



గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజు పల్లి లో శనివారం ఉదయం ఇంటి నుండి బయటకి వెళ్లిన బాలుడు అదృశ్యమయ్యాడు. ఆకుల రాజేష్ కుమార్ (18) శనివారం ఉదయం 10 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళాడని కూలి పనులకు వెళ్లిన తల్లి సాయంత్రం వచ్చేసరికి కొడుకు ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ఇండ్లలో మరియు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లి ఆకుల భాగ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది



# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

- ప్రణాళికబద్ధంగా గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
- పదేళ్లలో బిఆర్ఎస్, బిజెపిలు చేసిందేమీ లేదు
- ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త.



నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో రెండు దఫాలు అధికారంలో కొనసాగిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒంటెద్దు పోకడలతో పాలన కొనసాగించి రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెంది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి పట్టం గట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థను ప్రణాళికబద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ గాడిలో పెడుతుందని, అంతేగాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేశామని తెలిపారు. అంతేగాకుండా రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పదేళ్లల్లో బిఆర్ఎస్, బిజెపిలు చేసిందేమీ లేదని, కేవలం సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటే అది జీర్ణించుకోలేక ప్రభుత్వంపై బురదజల్లే యత్నం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా 21వేల కోట్ల రూపాయల వరకు రైతులకు సంబంధించి 2లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించామని, రైతన్న సంక్షేమానికి రాజీలేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, దీంతో నూతనంగా వివాహం చేసుకున్న దంపతులకు రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు పని చేస్తుందని తెలిపారు. అదేవిధంగా నిరుపేదలకు గూడు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ముత్తారం మండల కేంద్రం నుంచి మంథని వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 60 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతలో లోపించకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఓడేడు మానేరు నదిపై గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేపట్టగా, గర్డర్ల గాలివానకే కూలిపోయాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వంతెన నిర్మాణానికి నిధులు వెచ్చించి నాణ్యతతో కూడిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షులు గోవిందుల పద్మ ఆనంద్, బిసి సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, నాయకులు బియ్యాని శివ కుమార్, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు, చెలుకల జితేందర్, వేల్పూరి సంపత్ రావు, శ్రీనివాస్, ఓదెలు తదితరులున్నారు.

# రామగుండం కమిషనరేట్‌ను రోడ్డు ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కమిషనరేట్‌లో 5కె రన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రోడ్డు ప్రమాదరహితంగా రామగుండం కమిషనరేట్‌ను తీర్చిదిద్దాలని, ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో ఆదివారం 5కె రన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించి, అనంతరం శాంతి కపోతాలను ఎగురవేశారు. 5కె రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన 5కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని, ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలని అన్నారు. గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసు వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగిందని సిపి తెలిపారు. ఈ సందర్భంగా 5కె రన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి



అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ, కమిషనరేట్ పరిధిలోని సిఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విటిడిఎలోని అంశాలపై చర్చించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి ఇటీవల జరిగిన విటిడిఎ సమావేశంలోని పలు అంశాలపై దేవాదాయ శాఖ కమిషనర్ ఈ.శ్రీధర్‌తో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం చర్చించారు. ఆదివారం రాజన్న ఆలయాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ ఈ.శ్రీధర్ దర్శించుకోగా, అనంతరం రాజన్న ఆలయ అభివృద్ధి, విటిడిఎ సమావేశంలోని అంశాలపై వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయనతో చర్చించారు. రాబోయే మహాశివ రాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీరి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈవో శ్రవణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, కూరగాయల శ్రీనివాస్ ఉన్నారు.



## మంథనిలో ఎండిడబ్ల్యూ ఎలక్ట్రికల్ షోరూం ప్రారంభం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో ఆదివారం ఎండిడబ్ల్యూ ఎలక్ట్రికల్ షోరూంను ఆసంస్థ మేనేజింగ్ డైరక్టర్ ఫౌండర్ కాపర్తి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండి శ్రీకాంత్ మాట్లాడుతూ పర్యావర్ణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ బైక్‌లు ఎంతో ఉపయోగ పడుతాయని రాబోయే కాలంలో కాలుష్య నియంత్రణకు తోడ్పడుతాయన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలను ఎక్కువగా ఉపయోగించాలని కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. మంథనిలో ఎలక్ట్రికల్ బైక్ షోరూంన ప్రారంభిం చినందుకు సంతోషంగా ఉందన్నారు. అందరు ఎల క్ట్రికల్ వాహనాన్ని ఉపయోగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం ప్రో ప్రేటర్ నీరటి కుమార్, కోలేటి శ్రీనివాస్, టీంలీడర్స్ వేల్పుల గట్టయ్య, ఎక్కటి మల్లారెడ్డి, సామల ఆశోక్, కొత్త ప్రవీణ్,చాట్లపల్లి రాజయ్య, వేల్పుల సతీష్, కొలిపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వేశారు.. రూల్స్ మరిచారు

- ప్రమాదకరంగా విద్యుత్ తీగలు
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగేపల్లి ప్రధాన రహదారి పైన తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు దర్శనమిస్తున్నాయి.నిత్యం లారీలు,బస్సులు, భారీ వాహనాలు తిరిగే ప్రధాన రహదారి పైన విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని స్థానికులు, ప్రయాణికులు భయపడుతున్నారు. ఇటీవల రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఫోర్ వే రోడ్డు పనులు చేస్తున్నారు.ఈ క్రమంలో రోడ్డును వెడల్పు చేస్తూనే రోడ్డు ఎత్తు కూడా పెంచడం జరిగింది. దీంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి విద్యుత్తు స్తంభాలు కిందికి అవ్వడంతో విద్యుత్ తీగలు వాటి ఎత్తు కూడా తగ్గింది. దీంతో నిత్యం వాహనాలు తిరుగుతూ, జనం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఒక స్తంభం దగ్గర ట్రాన్స్ఫార్మర్ కూడా చేతికి అందే ఎత్తులో ఉంది. ఓవైపు కిందికి ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ దగ్గర ప్రమాదం పొంచి ఉండడం, మరోవైపు రోడ్డుపైన విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో ప్రమాదం సంభవించే అవకాశం లేకపోలేదు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు పట్టించుకోని విద్యుత్ స్తంభాలు లతో పాటు ట్రాన్స్ఫార్మర్ కూడా ఎత్తులో ఉంచి కంచెతో ఏర్పాటు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# కానిస్టేబుల్ ధైర్యసహసాలకు సలాం

**టవర్ పైన ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని క్రిందకు దింపిన కానిస్టేబుల్ సంపత్ రెడ్డి**

తంగళ్ళపల్లి,జనవరి 5,ప్రభాతవార్త:



ఖాకీ వెనకాలా కాఠిన్యం ఉంటదని అనుకుంటారు.కానీ కారుణ్యం సైతం ఉంటదని ఈ కానిస్టేబుల్ నిరూపించాడు.తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న మార్క్ ఫోన్ టవర్ పైన కొమరవెల్లి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి పైకెక్కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.సుమారు 50 ఫీట్ల పైన ఉరి వేసుకున్న వ్యక్తిని క్రిందకు ఎలా తీసుకురావాలి అని ప్రయత్నాలు చేస్తుండగా కానిస్టేబుల్ సంపత్ రెడ్డి ధైర్యంతో టవర్ పైకెక్కి చాకచక్యంతో ఫైర్ సిబ్బంది సహకారంతో ఉరి వేసుకున్న వ్యక్తి ని కిందకు దింపాడు.ఈ కానిస్టేబుల్ ధైర్యసహసాలను, మానవత్వాన్ని చాటుకున్న తీరును పలువురు గ్రామస్తులు అభినందించారు.

## జిల్లాలో చైనా మాంజా విక్రయించిన వినియోగించినా చట్టపరమైన చర్యలు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లా పరిధిలో ఎవరైన ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలు విక్రయించిన,వినియోగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువతి, యువకులు గాలిపటాలను ఎగరవేయడానికి సిద్ధమవుతున వేళ గాలి పటాల విక్రయదారులు చైనా మాంజాను విక్రయించడం జరుగుతుందన్నారు.నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం కావడంతో పాటు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందిన్నారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగం పట్ల దూరంగా వుంటూ ఎవరికి హాని కలగని సాధారణ దారంలో గాలిపటాలను ఎగురవేసుకోవాలని సూచించారు . అలాగే ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి కై దేవాదాయ శాఖ కమిషనర్ తో చర్చించిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ ఐఏఎస్ స్వామి దర్శనమునకు వేములవాడ వచ్చిన సందర్భంగా కమిషనర్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి రాజన్న ఆలయ అభివృద్ధి గురించి, ఇటీవల వీటీడీఏ సమావేశంలోని పలు అంశాలపై చర్చించారు. రాబోవు మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీరి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, కూరగాయల శ్రీనివాస్ లు ఉన్నారు.


## రాజన్న ఆలయ అభివృద్ధి కై దేవాదాయ శాఖ కమిషనర్ తో చర్చించిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ ఐఏఎస్ స్వామి దర్శనమునకు వేములవాడ వచ్చిన సందర్భంగా కమిషనర్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిసి రాజన్న ఆలయ అభివృద్ధి గురించి, ఇటీవల వీటీడీఏ సమావేశంలోని పలు అంశాలపై చర్చించారు. రాబోవు మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీరి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, కూరగాయల శ్రీనివాస్ లు ఉన్నారు.


## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

వీణవంక, ప్రభాత వార్త:

ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చని వీణవంక ఎస్ఐ తిరుపతి అన్నారు. ఆదివారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా చల్లూరు గ్రామంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతుందని, వేగాన్ని తగ్గించి సురక్షితమైన ప్రయాణం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనం నడిపేటప్పుడు వాహనదారుని నమ్ముకొని ఉన్న కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం...

### -- చివరి ఆయకట్టు వరకు సాగు నీరందిస్తాం

వీణవంక, ప్రభాత వార్త:

ఎస్సారెస్పీ కాకతీయ పరిధిలో ఉన్నటువంటి హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతుల కు సాగునీరందిస్తామని, దానికి సంబంధించి ఎస్కేప్ గేట్ క్రింద కల్వల ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరందించి రైతులకు బాసటగా నిలుస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం మొలంగూరు క్రాస్ వద్ద ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కెనాల్ లో గల ఎస్కేప్ గేట్ ను రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీణవంక మండలంలోని మల్లన్నపల్లి, బ్రాహ్మణ పల్లి, వీణవంక, రెడ్డి పల్లి, రామకృష్ణ పూర్, పోతిరెడ్డిపల్లి, జమ్మికుంట మండలములోని గోవిందాపూర్, విలాసాగర్ రైతులకు సాగు నీరందిస్తామని ఆధైర్యపడవద్దని తెలిపారు.

### -- సంక్రాంతి తర్వాత రైతు భరోసా....

సంక్రాంతి పండుగ తర్వాత సాగు చేసిన రైతులకు భరోసా అలాగే భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందించి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణం బాలానగర్ కు చెందిన సయ్యద్ యాకూబ్ బి తన భర్త హైదర్ పై పెట్టిన కేసు లో తనకు సహాయం చేస్తానని, వారి మధ్య ఉన్న సమస్యను పరిష్కరిస్తానని నమ్మబలికి, మంగళపల్లి గ్రామం కోనరావుపేట మండలానికి చెందిన మాజీ సర్పంచ్ అయిన ఉప్పుల శ్రీనివాస్ తన దగ్గర ఉన్న ఎఫ్ఐఆర్ కాగితాలు తీసుకుని తనతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నాడని పేర్కొన్నారు. పోలీసులకు, కోర్టుకు డబ్బులు ఇవ్వాలని ఆమెను బెదిరించి ఆమె దగ్గర 30 వేల రూపాయలు తీసుకున్నాడని తెలిపింది. తన భర్తతో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తరచూ తనను లైంగిక వేధించాడని, అంతేకాకుండా తన లైంగిక వాంఛ తీర్చాలని తనను వేధించడం చేశాడని ఆరోపించారు. యాకుబ్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆదివారం ఉప్పుల శ్రీనివాస్ ను రిమాండ్ కి తరలించడం జరిగిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు.

## బెల్ట్ షాప్ తొలగించండి - భీంపల్లి వాసుల డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న బెల్ట్ షాపును తొలగించాలని భూపతి ప్రవీణ్ అధికారులను కోరారు. ఈ దుకాణం గ్రామస్తులకు, ముఖ్యంగా మహిళలకు అసౌకర్యాన్ని కలిగిస్తోందని, ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటలకు వరకు మందు బాబులతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. పాఠశాల, దేవాలయాలకు వెళ్లేవారిపై కూడా ప్రభావం చూపుతోందని, పాఠశాలలు, దేవాలయాల దగ్గర బెల్టుషాపులను నిర్వహించకూడదని, నిబంధనలు ఉన్నప్పటికి, స్థానిక అధికారులు, రాజకీయ నాయకుల మద్దతుతో దుకాణం నడుస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు బెల్ట్ షాప్ పైన చర్య తీసుకొని హనుమాన్ దేవాలయం ప్రాంతం లో ఉన్న బెల్ట్ షాప్ ని తొలగించవల్సిందిగా అధికారులని భీంపల్లి గ్రామ ఆడపడుచుల పక్షాన, ప్రజానీకం పక్షాన ప్రవీణ్ కోరారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గ, గ్రామాల అధ్యక్షుల ఎన్నిక

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం సూచన మేరకు బోయినిపల్లి మండల కేంద్రంలో నూతన మండల కార్యవర్గ ఎన్నికలో భాగంగా మండల అధ్యక్షులు పెంచాల మహేష్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శిగా దూస రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఏనుగుల ప్రశాంత్, నల్ల అనిల్, ప్రధాన అధికార ప్రతినిధి కార్యదర్శి రెడ్డివేని రాజు, కార్యదర్శి సావన పెళ్లి మహేందర్, కోశాధికారి ముద్దం వెంకటేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుర్రం జగన్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగాపూర్ రెండవి అనిల్, తడగొండ అడవెల్లి భూమేష్, వెంకట్రావుపల్లి కొండ దినేష్ గౌడ్, గుండన్నపల్లి రాధా అంజయ్య, మరలపేట కాసవేణి అంజయ్య, విలాసాగర్ కాసారపు కనకయ్య, రామన్నపేట కొత్తకొండ మహేష్, బూరుగుపల్లి గడ్డం శ్రీనివాస్, బోయినిపల్లి ఈర్ల రాజు లు ఎన్నుకోగా వీరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... బీసీ లోని అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేక బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఈడబ్ల్యూఎస్ విధానం వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన రోజురోజుకు బీసీల ఐక్యత బలపడుతుందని, రానున్న రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం అని హితవు పలికారు. బీసీలంతా ఐక్యంగా ఉండి రానున్న స్థానిక ఎలక్షన్లలో బీసీలు, సర్పంచులు, జెడ్పిటిసి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగారం కొమరవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ అరుణ్ తేజ చారి, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, కార్యదర్శిలు ఎడ్ల నరేందర్, సిలువేని మల్లేశం, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబు ఎలేందర్ తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 05:

అశ్వాపురం మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ వెనుక గల భూమి లో బంజారాల కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ కీ మరియు మేరమ్మ భవాని కి గద్దెల నిర్మాణము కార్యక్రమములో భాగంగా భూమి పూజాకార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆహ్వానిత వాలీబాల్ టోర్నమెంట్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో జనవరి 12వ తేదిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం, సంక్రాంతి సెలవులను యువకులు సద్వినియోగం చేసుకోవడానికి జనవరి 12, 13 తేదీలలో రెండు రోజులు యువకులకు ఉమ్మడి జిల్లా స్థాయిలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంగ స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ స్వామి యాదవ్ మాట్లాడుతూ.... యువకులు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నతంగా ఎదిగి గ్రామానికి తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉంటుందని, యువకులు పెడదారి పట్టకుండా వ్యసనాలకు లోను కాకుండా ఆదర్శంగా నిలవాలని, టోర్నమెంట్ ప్రథమ స్థాన విజేత జట్టుకు రూ. 15000, రెండో స్థానం పొందిన జట్టుకు రూ. 10000, మూడో స్థానం పొందిన జట్టుకు రూ. 6000, 4వ స్థానం పొందిన జట్టుకు రూ. 4000 ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరుగుతుందని, కాబట్టి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడా జట్ల వారు టోర్నమెంట్ నిర్వహణ బాధ్యులు సంగ స్వామి యాదవ్ 9133653345, శ్రీనివాస్ 90106104435, ప్రశాంత్ 7989086749 లను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండా గోవిందం రెడ్డి, బూర సదానందం, విక్కుర్తి లక్ష్మీనారాయణ, వనపర్తి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి కిరణ్, స్తంభంపల్లి తిరుపతి, చందనం శ్రీనివాస్, సంతోష్, జగన్, మహేందర్, వాలీబాల్ క్రీడాకారులు వెళ్ల ప్రకాష్, పొన్నాల శ్రీనివాస్, రేగుల రాజు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ని ఆదివారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్ కుటుంబం సమేతంగా దర్శించుకున్నారు. కమిషనర్ దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడె మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేసిన పిదప ఈఓ. కె. వినోద్ రెడ్డి కమిషనర్ దంపతులకు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈఓ. జి. శ్రావణ్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేందర్, శ్రీకాంత చారి, సింహాచారి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయంలో శ్రీ మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం హవనము కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కళ్యాణ మంటప నిర్మాణానికి శంకుస్థాపన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థల దాతలైన దామెర వంశీయులు దామెర రాము, దామెర హరికృష్ణ, దామెర అనురాగ్, మంటప నిర్మాణ దాత ఎస్వీఆర్ విద్యాసంస్థల అధినేత గౌరిశెట్టి జగన్ లను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, టిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, గాయత్రి బ్రహ్మణ సభ్యులు సురేష్ శర్మ, శ్రీధరాచార్యులు, విశ్వనాథశర్మ, రాకేష్ శర్మ, రాజేశ్ శర్మ, అర్చకులు రాజీవీర, రాజేందర్, ఆలయాల కమిటి సభ్యులు కోటేశ్వర రావు, యతిపతి అరుణ్, కూమర్, సాయి తదితరులు పాల్గొన్నారు.